ప్రజావీక్షణం దినపత్రిక
విలేకర్లు కావలెను
అసలైన అక్షర జ్ఞానాన్ని తెలియజేస్తూ విలువలతో కూడిన జీవన శైలిలో
ప్రేరణ కలిగించే విషయాలపై అవగాహన కలిగిస్తూ
ప్రజల పక్షాన నిలబడాలని అనుకుంటున్నారా.?
బాధ్యతయుతమైన జర్నలిజంలో రాణించాలనుకుంటున్నారా.?
అయితే రండి.. అక్షరాన్ని అనుకున్న విధంగా రాద్దాం..
తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా
జిల్లాలు, మండలాల వారీగా నిబద్ధతతో
పని చేసే విలేకరులు కావలెను
PJV ప్రజా వీక్షణం టీవి
9866330400


# ప్రజావీక్షణం

దినపత్రిక

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్


PJV ప్రజా వీక్షణం టీవి
Subscribe

www.prajaveekshanam.in సంపుటి:16 సంచిక :262 16 ఆదివారం ఆగస్టు 2026 పేజీలు : 08 వెల:రూ.2/-

Published from : Vijayawada, Krishna, Guntur, Kakinada, Vishakhapatnam, Vijayanagaram, Prakasham, Kadapa, Kurnool, Tirupathi, Anantapur, East Godavari, West Godavari



## వరుసగా 13వసారి జెండా ఆవిష్కరణ

### - ఎర్రకోటపై జెండా ఎగరేసిన ప్రధాని మోదీ...





- తొలిసారిగా పూర్తిస్థాయి వందేమాతర గీతాలపన
- పూలవర్షం కురిపించిన వాయుసేన హెలికాప్టర్లు

న్యూఢిల్లీ,ఆగస్ట్15( ప్రజా విక్షణం):

దేశవ్యాప్తంగా 80వ స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. రాజధాని ఢిల్లీలో ఎర్రకోటపై ప్రధాని మోదీ జాతీయ జెండా ఎగురవేశారు. ఢిల్లీలోని ఎర్రకోటపై మోదీ వరుసగా 13వ సారి జాతీయ జెండా ఎగురవేశారు. దేశ చరిత్రలో తొలిసారిగా వందేమాతరం గేయాన్ని పూర్తిగా ఈ వేడుకల్లో ఆలపించారు. అనంతరం జాతీయ గీతం 'జనగణమన'ను ఆలపించారు. ఆ సమయంలో వాయుసేన పూలవర్షం కురిపించింది. ఒక హెలికాప్టర్ జాతీయ పతాకాన్ని.. మరొకటి 'వందేమాతరం' అని రాసి ఉన్న జెండాను మోసుకెళ్లాయి. 'వందేమాతరం' గేయానికి 150 ఏళ్లు పూర్తయిన సందర్భంగా గతేడాది నవంబర్ 7 నుంచి ఏడాది పాటు కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాలు జరుగుతోన్న సంగతి తెలిసిందే.

...మిగతా 2 లో...

## గోల్కొండలో జెండా ఎగరేసిన

### - సీఎం రేవంత్ రెడ్డి...

- కృష్ణా-గోదావరి జలాల్లో రాజీపడే ప్రసక్తే లేదు - సంక్షే మమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోంది - 31 నెలల కృషి ఫలితాలు ఇప్పుడిప్పుడే కనిపిస్తున్నారు - తలసరి ఆదాయంలో టాప్‌లో ఉన్నాం - రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటదన్న నమ్మకం - అధికారంలోకి రాగానే 2లక్షల రుణామఫీ చేపట్టాం

హైదరాబాద్,ఆగస్ట్15( ప్రజా విక్షణం):

తెలంగాణ నీటి హక్కుల విషయంలో రాజీ పడేది లేదని, పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేసి రైతుల కళ్లలో ఆనందం చూస్తామని ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. గోల్కొండ కోట లో నిర్వహించిన స్వాతంత్ర్య వేడకలకు సీఎం ముఖ్యఅతిథిగా హాజరై జాతీయపతాకాన్ని ఆవి ష్కరించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లా డుతూ.. విద్య, వైద్యం.. ఈ ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్య అంశాలని తెలిపారు.సంక్షేమం కోసం కృషి చేస్తున్న ప్రభుత్వం తమది అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని గోల్కొండ కోటపై సీఎం జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ప్రజలనుద్దేశించి ప్రసంగిస్తూ..

...మిగతా 2 లో...



## చరిత్ర తెలుసుకుంటేనే ... భవిష్యత్ నిర్మాణం

- టిఆర్ఎస్ కార్యాలయంలో జెండా ఆవిష్కరణలో కవిత

హైదరాబాద్,ఆగస్ట్15( ప్రజా విక్షణం):

చరిత్రను తెలుసుకున్న వాళ్లే భవిష్యత్తును చక్కగా నిర్మించగలరని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కవిత అన్నారు. టీఆర్ ఎస్ రాష్ట్ర కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కవిత జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం మాట్లాడుతూ... బ్రిటీష్ పాలనలో జరిగిన అఘాయిత్యాలు, విభజించి పాలించిన విధానం అందరికీ తెలియాల్సిన అవసరం ఉందన్నారు. రెండు ప్రపంచ యుద్ధాలకు భారతీయులను సైనికులుగా వాడుకొని ఎంతో మంది చావులకు కారణమయ్యారని మండిపడ్డారు. బ్రిటీష్ వాళ్లు వచ్చిన తర్వాతే కుల వ్యవస్థ మరింత పెరిగిందని వ్యాఖ్యానించారు.

...మిగతా 2 లో...

## సత్తా చాటగల నైపుణ్యాలు మన సొంతం

- భారత్‌కు ప్రపంచస్థాయి నాయకత్వ లక్షణం
- అన్ని రంగాల్లో దూసుకు పోయే తత్వం
- యువత ఓ గంట సమయం కేటాయిస్తే చాలు
- జనగణనలో ఖచ్చితమైన సమాచారం ఇవ్వండి
- దానితోనే దేశ అభివృద్ధి ప్రణాళికలు రచించగలం
- ఎర్రకోట నుంచి ప్రధాని మోడీ పిలుపు
- ఎర్రకోట వేడుకలకు దూరంగా రాహుల్, ఖర్గే





న్యూఢిల్లీ,ఆగస్ట్15( ప్రజా విక్షణం):

భారత్‌కు ప్రపంచస్థాయి నాయకత్వ లక్షణాలు ఉన్నాయని, అన్నిరంగాల్లో దూసుకుపోయే సమర్థత ఉందని ప్రధాని మోడీ అన్నారు. సవాళ్లు స్వీకరించి ముందుకు సాగడం ద్వారా మనమేంటో సత్తా చూపగలమన్నారు. ఎర్రకోట వేదికగా ప్రధాని మోదీ యువత లక్ష్యంగా పలు కార్యక్రమాలను ప్రకటించారు. కోటి మంది యువతకు ఏఐ నైపుణ్యాలలో శిక్షణ ఇస్తామని, పోటీ పరీక్షలకు ఉచిత ఆన్‌లైన్ కోచింగ్ అందిస్తామన్నారు. పేద, మధ్యతరగతి కుటుంబాలపై ఉన్న ఆర్థిక భారాన్ని తగ్గించడమే.. ఉచిత కోచింగ్ కార్యక్రమ లక్ష్యమని చెప్పారు. అలాగే ప్రస్తుతం దేశంలో జరుగుతోన్న జనగణన గురించి ప్రస్తావించారు. దానిలో యువత చురుగ్గా పాల్గొనాలని మోదీ పిలుపునిచ్చారు.

...మిగతా 2 లో...



## దేశంలో ఎక్కడా సన్నబియ్యం పంపిణీ లేదు

- 89 లక్షల కార్డులను 2.80 కోట్లకు చేర్చాం
- బిఆర్ఎస్ నేతలు తప్పుడు ప్రచారాలు మానాలు
- సంగారెడ్డి సభలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

సంగారెడ్డి,ఆగస్ట్15( ప్రజా విక్షణం):

తెలంగాణలో ఇస్తున్నట్టు దేశంలో ఎక్కాడా కూడా సన్నబియ్యం పంపిణీ జరగడం లేదని పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.

...మిగతా 2 లో...



## ప్రజల అవసరాలు గుర్తించి సంక్షేమ పాలన

- అన్ని వర్గాలకు న్యాయం చేయడం కోసం కృషి
- స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీలో డిప్యూటి సిఎం భట్టి

ఖమ్మం,ఆగస్ట్15( ప్రజా విక్షణం):

తెలంగాణ ప్రజల అవసరాలే పరమావధిగా ప్రజా ప్రభుత్వం పాలన సాగిస్తోందని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు.

...మిగతా 2 లో...



## సాగర్ ఆయకట్టుకు గోదావరి జలాలు

- రాజీవ్ లింక్ కెనాల్ ద్వారా విడుదల
- ఎమ్మెల్యే పాయంతో కలసి విడుదల చేసిన మంత్రి తుమ్మల

భద్రాద్రి కొత్తగూడెం,ఆగస్ట్15( ప్రజా విక్షణం):

ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు సరిగ్గా లేక పంటల సాగుకు ఇబ్బందులు ఏర్పడ్డాయని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. రాజీవ్ లింక్ కెనాల్ ద్వారా గోదావరి జలాలు.. సాగర్ ఆయకట్టుకు భరోసాగా మారిందన్నారు. మారేళ్లపాడు ఎత్తిపోతల పథకాన్ని నెలాఖరులోపు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. నీళ్ల దగ్గర రాజకీయాలు చేస్తే ఊరుకునేది లేదని స్పష్టం చేశారు. రాజీవ్ లింక్ కెనాల్‌కు గోదావరి జలాలను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విడుదల చేశారు. శనివారం అశ్వాపురం మండలం సీతారామ పంప్ హౌస్ వద్ద మంత్రి తుమ్మల, ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు..

...మిగతా 2 లో...

## జగ్గారెడ్డి హనుమంతుడి లాంటి వాడు

### - సిఎం రేవంత్ ఆసక్తికర వ్యాఖ్యలు

సంగారెడ్డి,ఆగస్ట్15( ప్రజా విక్షణం):

జగ్గారెడ్డి లాంటి ప్రజాప్రతినిధిని దూరం చేసుకోవడం ప్రజలు చేసుకున్న దురదృష్టమని సిఎం రేవంత్ అన్నారు. పదవులతో సంబంధం లేకుండా ప్రజల్లో ఉండే నేత జగ్గారెడ్డి అని ప్రశంసించారు. కొత్త స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ ప్రారంభోత్సవ కార్యక్రమం సందర్భంగా సంగారెడ్డిలో సీఎం రేవంత్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తన ప్రసంగం ముగించే సమయంలో సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డిపై ప్రశంసలు కురిపించారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ రాముడైతే.. జగ్గారెడ్డి హనుమంతుడులాంటి వారని వ్యాఖ్యానించారు.

...మిగతా 2 లో...



ప్రజావీక్షణం దినపత్రిక

# సత్తా చాటగల నైపుణ్యాలు మన సొంతం

మొదటిపేజీ తరువాయి

'నేను అందరినీ ఒక ఫేవర్ చేయాలని అడుగుతున్నాను. ఒక గంటా, రెండు గంటల సమయం కేటాయించండి. అది దేశానికి ఎంతో ఉపయోగపడుతుంది. ఆ మాత్రం సమయం దేశాన్ని ఎలా బలోపేతం చేస్తుందా..? అని యువత ఆలోచిస్తూ ఉండొచ్చు. వారి భాగస్వామ్యంతో ప్రతి ఇంట్లో జనాభా గణనకు ఒక అనుకూల వాతావరణం ఏర్పడేందుకు అవకాశం ఉంటుంది. గణన అంటే లెక్కలన్నీ ఒక దగ్గర రాసుకోవడం కాదు. జనాభా లెక్కల సమయంలో ప్రజలు ఇచ్చే వివరాల ఆధారంగానే జాతీయ విధానాలు, పథకాలు రూపుదిద్దుకుంటాయి. దేశ ప్రగతికి ఆ లెక్కలు సూచీగా ఉంటాయి. అందుకే కచ్చితమైన, స్పష్టమైన సమాచారం ఇవ్వడం అత్యంత కీలకం అని మోదీ పేర్కొన్నారు. అలాగే 'దిమాగీ నక్సల్స్' గురించి మాట్లాడుతూ.. వారిని దేశానికి కొత్త శత్రువులుగా అభివర్ణించారు. 'సంపత్య రాలుగా మావోయిస్టు భావజాలం ఉన్న వ్యక్తులు దేశంలో బలంగా పాతుకుపోయారు. అదవుల్లోని సాయుధ నక్సల్స్‌ను నిర్మూలించి, ఆ సంక్షోభం నుంచి దేశాన్ని విముక్తి చేయడంలో ప్రభుత్వం విజయం సాధించింది. సాయుధ నక్సల్స్ కనుమరుగైనా.. 'దిమాగీ నక్సల్స్' మిగిలి ఉన్నారు. వారు ఒక అవకాశం కోసం ఎదురు చూస్తున్నారు. సమాజాన్ని తప్పుడు మార్గంలోకి లాగడానికి వారు కొత్త ఎత్తుగడలు వేస్తున్నారు. మనం వారిని గుర్తించి.. ఏకాకిని చేయాలని సూచించారు. తయారీ, వ్యవసాయం, సాంకేతికత, మౌలిక సదుపా యాలు, రక్షణ రంగం, గ్రీన్ అండ్ బ్లూ ఎకానమీ, ఇండియాన్ సాఫ్ట్ పవర్ కోసం 'సప్తధార' రోడ్‌మ్యాప్‌ను మోదీ ప్రకటించారు. మహిళా కోటా బిల్లుపై ప్రతిష్టంభన నెలకొన్న నేపథ్యంలో.. తన ప్రసంగంలో దాని ప్రస్తావన తీసుకువచ్చారు. ప్రతిపక్షాలు విభేదాలను పక్కనపెట్టి.. పార్లమెంట్, శాసనసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు సహకరించాలని కోరారు. క్రెడిట్ వారే తీసుకున్నా ఫర్వాలేదని, కానీ బిల్లు పాసయి మహిళలకు గౌరవం దక్కాలన్నదే తన ఆకాంక్ష అన్నారు. భారత్ ఇకపై చిన్న కలలతో ముందుకు వెళ్లలేదని, ఆలోచనా పరిధి విస్తృతం చేసుకునేందుకు ఉన్నత లక్ష్యాలు అవసరమని మోదీ పిలుపునిచ్చారు. భారతదేశం అభివృద్ధి చెందిన దేశంగా మారినప్పుడు ప్రపంచం మన వైపు చూసే తీరే మారుతుందని పేర్కొన్నారు. ఇతర దేశాలపై ఆధారపడి జీవించలేమని, స్వయం సమృద్ధి సాధించాలన్నారు. టెక్ ప్రపంచంలో చిప్‌ల విలువను భారతదేశం అర్థం చేసుకుంటోందని, అందుకే మూడు సెమీకండక్టర్ ప్లాంట్లను ఏర్పాటు చేసిందని తెలిపారు. సమీప భవిష్యత్తులో మరిన్ని సెమీకండక్టర్ ప్లాంట్లను ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. ఇప్పుడు ప్రతిభారతీయుడు స్థానిక ఉత్పత్తులకు మద్దతు ఇవ్వడంపై సంతోషం వ్యక్తంచేశారు. తమ ప్రభుత్వ హయాంలో 25 కోట్లమంది పేదరికం నుంచి బయటపడ్డారని తెలిపారు. అభివృద్ధి దిశగా దృఢ సంకల్పంతో పయనిస్తోన్న 140 కోట్ల మంది భారతీయులను ఆపడం అసాధ్యం అని పేర్కొన్నారు. దేశంలోని పలు ప్రాంతాల్లో ఇటీవల సంభవించిన విపత్తుల గురించి ప్రస్తావించారు. బాధిత కుటుంబాలకు దేశం మొత్తం అండగా ఉంటుందని సంఘీభావం తెలిపారు. దేశంలో 70 నగరాల్లో పైప్‌లైన్ ద్వారా వంటగ్యాస్ సరఫరా చేస్తున్నాం. 1.75 కోట్ల ఇళ్లకు పైప్ ద్వారా వంటగ్యాస్ సరఫరా చేస్తున్నాం. ఇంధన భద్రత సాధించడం దేశ తక్షణ అవసరం. వంద గిగావాట్ల అణు ఇంధనం సాధించడం మనలక్ష్యం అన్నారు. ఇటవలే హైడ్రోజన్ రైలును విజయవంతంగా నడిపించాం. 90 ఏళ్లలో 30 శాతం మాత్రమే రైల్వే ఎలక్ట్రిఫికేషన్ జరిగింది. 10 ఏళ్లలో 70 శాతం రైల్వే ఎలక్ట్రిఫికేషన్ పూర్తి చేశాం. ఇటీవలే హైడ్రోజన్ రైలును విజయవంతంగా నడిపించామని అన్నారు. 50 లక్షల ఇళ్లకు సౌరశక్తి విద్యుత్ అందిస్తున్నాం. దేశంలో ఐదు న్యూక్లియర్ రియాక్టర్లు ఏర్పాటు చేస్తున్నామని మోదీ తెలిపారు.అయితే స్వాతంత్య్ర వేడుకల్లో ఈసారి కూడా లోక్‌సభ, రాజ్యసభల్లో విపక్ష నేతలు రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే హాజరుకాలేదు. సీటింగ్, ఇతర ప్రొటోకాల్ వారి పదవులకు అనుగుణంగా ఉండటం లేదని కాంగ్రెస్ గతంలో ఆరోపించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే వారు వరుసగా రెండోసారి గైర్హాజరయ్యారు.

# ఎర్రకోటపై జెండా ఎగరేసిన

మొదటిపేజీ తరువాయి

ఈ క్రమంలోనే జాతీయ గీతం 'జన గణ మన'తో పాటు వందేమాతరానికి ప్రభుత్వం సమాన హోదా కల్పిస్తూ చట్టం చేసింది. ఈ చట్టం ప్రకారం.. 'వందేమాతరం'ని అవమానించినా, ఆలపిస్తున్న సమయంలో ఆటంకం కలిగించినా ఇకపై చట్టరీత్యా నేరంగా పరిగణిస్తారు.స్వాతంత్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రముఖ సెర్చ్ ఇంజిన్ సంస్థ గూగుల్ ప్రత్యేక డూడుల్‌ను రూపొందించింది. ఇది భారతీయ వస్త్ర కళలు, సంస్కృతి సంప్రదాయాలు, వైవిధ్యాన్ని చాటిచెబుతోంది. 22 విభిన్న ప్రాంతీయ వస్త్ర సంప్రదాయాలను తెలియజేసే డిజైన్లు అందులో కనిపిస్తున్నాయి. చేతితో నేసిన ఈ వస్త్రాల డూడుల్ దేశవ్యాప్తంగా ఉన్న నేత కార్మికులు, రైతులు, బ్లాక్-ప్రింటర్ల సామూహిక శ్రమను ప్రతిబింబిస్తోంది. జెండా ఎగురవేయడానికి ముందు ప్రధాని మోదీ రాజ్‌ఘాట్ వద్ద మహాత్ముడికి నివాళులు అర్పించారు. అనంతరం ఎర్రకోట వద్ద గౌరవవందనం స్వీకరించి త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ వేడుకలు ప్రారంభమైన సమయంలో వాయుసేన పూలవర్షం కురిపించింది. స్వాతంత్య్ర దినోత్సవం రోజున మోదీ జెండా ఎగురవేయడం ఇది 13వసారి కావడం విశేషం. జెండా ఎగురవేసిన అనంతరం ఆయన దేశ ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. 'ఈ రోజు మనమంతా 80వ స్వాతంత్య్ర దినోత్సవాన్ని జరుపుకొంటున్నాం. ప్రతి హృదయంలో 'వందేమాతరం' ధ్వనిస్తోంది. ప్రతి ఇంట్లో త్రివర్ణ పతాకం రెపరెపలా డుతోంది. కొత్త తీర్మానాలతో సరికొత్త ఉత్సాహంతో దేశం ముందుకు సాగుతోంది. గతంలో ఐదు బలహీన దేశాల జాబితాలో ఉన్న భారత్.. 12 ఏళ్ల తర్వాత ఇప్పుడు వేగంగా అభివృద్ధి చెందుతోన్న ఆర్థిక వ్యవస్థగా మారింది' అని మోదీ అన్నారు.

# ప్రజల అవసరాలు గుర్తించి సంక్షేమ పాలన

మొదటిపేజీ తరువాయి

కాంగ్రెస్ పాలనలో మహిళలు, విద్యార్థులు, రైతులు సహా అన్ని వర్గాలకూ సంక్షేమం అందుతోందని పేర్కొన్నారు. ఖమ్మం జిల్లా కలెక్టరేట్‌లో తెలంగాణ రాష్ట్ర పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. డిప్యూటీ సీఎం భట్టి ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులకు కార్డులు అందజేశారు. ఈ సందర్భంగా గత ప్రభుత్వం కొత్త రేషన్ కార్డుల జారీ విషయంలో కాలయాపన చేసిందని విమర్శించారు. ప్రజా పంపిణీ వ్యవస్థలో సకలీలను పూర్తిగా అరికట్టేందుకు ఈ కొత్త స్మార్ట్ కార్డులలో ఎన్క్రిప్టెడ్ క్యూఆర్ కోడ్, ప్రత్యేక హోలోగ్రామ్, వాటర్ మార్క్, యూవీ లోగో సహా 9 రకాల పటిష్టమైన భద్రతా ఫీచర్లను పొందుపరిచామని భట్టి అన్నారు. ఈ-పాస్ యంత్రాలతో బయోమెట్రిక్ విధానాన్ని అనుసంధానించి రేషన్ పంపిణీలో నూరు శాతం పారదర్శకతను తీసుకువస్తున్నామన్నారు. రాష్ట్రంలోని ప్రతి నిరుపేద కుటుంబానికి ఆహార భద్రత కల్పించడమే లక్ష్యంగా 3.42 కోట్ల మందికి నెలకు 6 కిలోల చొప్పున సన్న బియ్యాన్ని ఉచితంగా అందిస్తున్నాం. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఈ సరికొత్త డిజిటల్ కార్డులు మంజూరు చేస్తూ, వాటి ద్వారా అనేక సంక్షేమ పథకాలను ప్రజలకు మరింత చేరువ చేస్తున్నాం. పేదలకు మెరుగైన వైద్యం కోసం రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.10 లక్షలకు పెంచడంతో పాటు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇళ్ల ద్వారా సొంతింటి కల సాకారం, మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం వంటి పథకాలతో ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావడమే మన ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అన్నారు. తెలంగాణను దేశంలోని ఇతర రాష్ట్రాలతోనే కాకుండా, ప్రపంచంలోని అభివృద్ధి చెందిన దేశాలతో పోటీపడే స్థాయికి తీసుకెళ్లేలా మన ప్రభుత్వం అడుగులు వేస్తోందని భట్టి తెలిపారు. మహిళా సాధికారతకు కాంగ్రెస్ ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందన్నారు. మహాలక్ష్మి పథకం ద్వారా ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడంతో పాటు, స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలు అందిస్తున్నామని పేర్కొన్నారు. రాష్ట్రంలోని ప్రతి విద్యార్థికి అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన విద్యను అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం పని చేస్తోందని తెలిపారు. ఈ మేరకు రాష్ట్రవ్యాప్తంగా ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టిందని భట్టి చెప్పుకొచ్చారు. విద్యా రంగంలో మౌలిక సదుపాయాలను మెరుగు పరిచి విద్యార్థులకు మంచి భవిష్యత్తును అందించేందుకు చర్యలు చేపడుతున్నామని ఆయన పేర్కొన్నారు. మరోవైపు, అన్నదాతల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. రైతు భరోసాతో పాటు అనేక సంక్షేమ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నామని చెప్పారు. రైతులకు అండగా నిలుస్తూ వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని వివరించారు. తెలంగాణ ప్రజల ఉజ్వల భవిష్యత్తుకు బలమైన పునాదులు వేస్తున్నామని డిప్యూటీ సీఎం పేర్కొన్నారు. తెలంగాణను దేశంలోని ఇతర రాష్ట్రాలతోనే కాకుండా ప్రపంచంలోనే అభివృద్ధి చెందిన దేశాలతో పోటీపడే స్థాయికి తీసుకెళ్లడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. అనంతరం స్మార్ట్ రేషన్ కార్డులు అందుకున్న లబ్ధిదారులకు భట్టి విక్రమార్క శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలకు సంక్షేమ పథకాల ఫలాలు మరింత సమర్థవంతంగా అందేలా ప్రభుత్వం పనిచేస్తుందని ఆయన హామీ ఇచ్చారు.

# గోల్కొండలో జెండా ఎగరేసిన సీఎం రేవంత్ రెడ్డి...

మొదటిపేజీ తరువాయి

ఈ ప్రభుత్వ 32 నెలల కృషి ఇప్పుడిప్పుడే కనిపిస్తోందని.. తలసరి ఆదాయంలో టాప్‌లో ఉన్నామన్నారు. వ్యవసాయాన్ని పండగ చేయాలని నిర్ణయించామని తెలిపారు. రైతు బాగుంటేనే.. రాష్ట్రం బాగుంటుందన్న ముఖ్యమంత్రి.. రైతు సంక్షేమం కోసం అనేక పథకాలు చేపట్టామన్నారు. రైతు భరోసా కింద రూ.36వేల కోట్లు పెట్టుబడి సాయం అందించామని చెప్పారు. అలాగే, రైతు సంక్షేమం కోసం రూ.లక్ష 70వేల కోట్లు, రూ.2లక్షల వరకు రైతు రుణమాఫీ చేశామని వివరించారు. సన్న వడ్లకు రూ.500 బోనస్ ఇస్తున్నామన్నారు. ధాన్యం ఉత్పత్తిలో తెలంగాణ రికార్డులు సృష్టించిందని తెలిపారు. కృష్ణా-గోదావరి జలాల్లో రాష్ట్రానికి ప్రకృతే లేదని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. తెలంగాణకు రావాల్సిన ప్రతి నీటి బొట్టును సాధించి తీరుతామన్నారు. పెండింగ్ ప్రాజెక్టులు పూర్తిచేసి రైతుల కళ్లల్లో ఆనందం చూస్తామన్నారు. త్వరలోనే పాలమూరు పూర్తి చేసి నీరందిస్తామని తెలిపారు. వ్యవసాయంతో పాటు ఇళ్లకు ఉచిత కరెంట్ ఇస్తున్నామని, కల్యాణలక్ష్మి కింద ఆడబిడ్డలకు రూ.4,790 కోట్లు అందజేశామని అన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేసే సంకల్పంతో ఉన్నామని చెప్పుకొచ్చారు. 15 లక్షలకు పైగా కొత్త రేషన్ కార్డులు మంజూరు చేశామని,2 విడతల్లో 5.50లక్షల ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తున్నామని తెలిపారు. క్యూర్ పరిధిలో ఇందిరమ్మ టవర్లు నిర్మించి అందించనున్నామని తెలియజేశారు. దేశంలోనే తొలిసారి తెలంగాణలో కులగణన జరిగిందని.. తెలంగాణ ఒత్తిడి వల్లే కేంద్రం జనగణనలో కులగణన చేర్చిందని తెలిపారు. కొత్తగా 2.50లక్షల మందికి పెన్షన్లు మంజూరు చేస్తున్నామన్నారు. సినీ కార్మికుల సంక్షేమం కోసం త్వరలో బోర్డు ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. విద్యా సూచీలో 21 నుంచి 14వ స్థానానికి తెలంగాణ చేరిందని రేవంత్ తెలిపారు. నియోజకవర్గానికొక ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణాన్ని చేపట్టామన్నారు. స్కూళ్లలో అల్పాహారం, మధ్యాహ్న భోజనం పెడుతున్నామని, 100కు పైగా తెలంగాణ పబ్లిక్ స్కూళ్లు నిర్మించే యోచనలో ఉన్నామని చెప్పారు. అక్రమాలు జరగకుండా ఉద్యోగాల ప్రక్షాళన చేశామన్నారు. మట్టిలో మాణిక్యాలను వెలికితీసేందుకు సీఎం కప్ పోటీలు నిర్వహిస్తున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఇప్పటికే ఉస్మానియా కొత్త ఆసుపత్రి భవనం నిర్మాణంలో ఉంది. 8 కొత్త మెడికల్ కాలేజీలకు భవనాలు నిర్మిస్తున్నాం. విద్యా సూచీలో 21వ స్థానంలో ఉన్న తెలంగాణ 14కు చేరుకుంది. నియోజకవర్గానికొక ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం చేపట్టాం. వందకు పైగా తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ నిర్మించే లక్ష్యంతో ఉన్నాం. ప్రభుత్వ స్కూళ్లలో ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనం పెడుతున్నాం. అక్రమాలు జరగకుండా టీజీపీఎస్సీని ప్రక్షాళన చేశామని అన్నారు. మట్టిలో మాణిక్యాలను వెలికితీసేందుకు సీఎం కప్ పోటీలు నిర్వహించాం. త్వరలో జరిగే ఖేల్ ఇండియా పోటీలకు హైదరాబాద్ ఆతిథ్యం ఇస్తుంది. టీఎస్ ఐపాస్ ద్వారా రూ.1.95లక్షల కోట్ల పెట్టుబడులు సాధించాం. మరో 78వేలకు పైగా ఉద్యోగ అవకాశాలు రాబోతున్నాయి. ప్రఖ్యాత సంస్థలు హైదరాబాద్ జీసీసీలు ఏర్పాటు చేస్తున్నాయి. నగరంలో ఇప్పటికే 355కు పైగా జీసీసీలు పనిచేస్తున్నాయి. అమెజాన్ సంస్థ రాష్ట్రంలో 7 బిలియన్ డాలర్ల పెట్టుబడి పెడుతోంది. కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయాలనే ఉక్కు సంకల్పంతో ఉన్నాం. మహిళలను ఆర్టీసీ అద్దె బస్సులకు యజమానులుగా చేశాం. 15 లక్షలకు పైగా కొత్త రేషన్‌కార్డులు మంజూరు చేశాం. రెండో విడత కొత్త రేషన్ కార్డుల పంపిణీ ఇవాళే ప్రారంభించుకుంటున్నాం. వృద్ధ తల్లిదండ్రుల కోసం చట్టం చేసిన తొలి రాష్ట్రం తెలంగాణ అని సీఎం వివరించారు.

# అణగారిన వర్గాల ఆశాజ్యోతి సర్దార్ గౌతు లచ్చన్న

### -బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి కృషి చేసిన మహనీయుడు

### -నేడు ఆయన జయంతి

గౌతు లచ్చన్న భారతదేశంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ తరువాత సర్దార్ అనే గౌరవం పొందిన ఏకైక వ్యక్తి . లచ్చన్న సాహసానికి, కార్యదక్షతకు మెచ్చి ప్రజలిచ్చిన కితాబే సర్దార్. సర్దార్ గౌతు లచ్చన్న, వి.వి.గిరి, నేతాజీ సుభాష్ చంద్రబోస్, జయంతి ధర్మతేజ, మొదలగు అనేకమంది జాతీయ నాయకులతో కలిసి భారత దేశ స్వాతంత్య్ర పోరాటాలలో పాల్గొని, అనేక పర్యాయాలు జైలుకు వెళ్ళాడు. ప్రకాశం పంతులు, బెజవాడ గోపాలరెడ్డి మంత్రివర్గంలో మంత్రి పదవి నిర్వహించిన లచ్చన్న, మద్యపాన నిషేధం విషయంలో ప్రకాశం పంతులుతో విభేదించి, అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టి, ప్రకాశం ప్రభుత్వ పతనానికి కారణభూతుడయ్యాడు. చిన్న రాష్ట్రాలు కావాలన్నాడు. తెలంగాణా కొరకు మర్రి చెన్నారెడ్డితో చేతులు కలిపాడు. తెలంగాణ రాష్ట్ర అవసరాన్ని, ఔచిత్యాన్ని వివరిస్తూ పుస్తకం వ్రాశాడు. ఇందిరాగాంధీ అత్యవసర పరిస్థితి విధించినప్పుడు వ్యతిరేకించి, స్వేచ్ఛ కోసం పోరాడాడు. చౌదరి చరణ్ సింగ్, జయప్రకాష్ నారాయణ, మసాని లతో పనిచేశాడు. సర్దార్ గౌతు లచ్చన్న ఉత్తర కోస్తా కళింగసీమలో ఉద్దానం ప్రాంతాన (నాటి గంజాం జిల్లా) సోంపేట తాలూకాలో బారువా అనే గ్రామంలో 1909 ఆగష్టు 16 వ తేదీన ఒక సాధారణ బీద గౌడ కుటుంబములో గౌతు చిట్టయ్య, రాజమ్మ దంపతులకు 8 వ సంతానంగా పుట్టాడు. లచ్చన్న తాత, తండ్రులు గౌడ కులవృత్తే వారికి కూడుబెట్టేది.ఈతచెట్లను కోత చేసి కల్లు సుత్తట్టి చేయడం, అమ్మడం చుట్టు ప్రక్క గ్రామాల్లో గల కల్లు దుకాణాలకు కల్లు సరఫరా చేయడం వారి వృత్తి. మెట్రిక్యులేషన్ చదువుతుండగానే 21వ ఏట గాంధీజీ పిలుపులేని విద్యకు స్వస్తి చెప్పి స్వాతంత్ర్యోద్యమంలో దూకాడు. 1930 లో మహాత్మాగాంధీ ఉప్పు సత్యాగ్రహానికి పిలుపినిచ్చాడు. దీనికి ప్రభావితుడైన లచ్చన్న బారువా సమీపంలో ఉన్న సముద్రపు నీరుతో ఉప్పు తయారుచేసి ఆ దబ్బుతో ఆ ఉద్యమాన్ని నడిపాడు. విదేశీ వస్తు బహిష్కరణోద్యమంలో పాల్గొని అందరూ చూస్తుండగానే తన విలువైన దుస్తులను అగ్నికి ఆహుతి చేశాడు. ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొంటున్నప్పుడు లచ్చన్నను అరెస్టు చేసి టెక్కలి, నరసన్నపేట సబ్ జైళ్లలో నెలపైగా రోజులు ఉంచారు. కోర్టు తీర్పు మేరకు మరో నెల రోజుల శిక్షను అతను బరంపురం జైల్లో అనుభవించవలసి వచ్చింది. వివిధ పార్టీలలో పనిచేసిన లచ్చన్న ఆ తరువాత అన్ని రాజకీయ పార్టీలతో తెగతెంపులు చేసుకుని, పార్టీలకు అతీతంగా బడుగు వర్గాల సంక్షేమానికి కృషి చేస్తూ వచ్చాడు. మన దేశంలో సర్దార్ అంటే ఇద్దరే. ఒకరు సర్దార్ వల్లభభాయి పటేల్. మరొకరు సర్దార్ గౌతు లచ్చన్న. ఒకరిది దేశస్థాయి, మరొకరిది రాష్ట్ర స్థాయి. సర్దార్ అంటే సేనాని. స్వాతంత్ర్యోద్యమ పోరాట వీరునిగా ఎన్నో ఉద్యమాలు నడిపిన కురువృద్ధుడు సర్దార్ గౌతు లచ్చన్న. జమీందారీ వర్గాల వ్యతిరేక పోరాట వీరునిగా మంచి మనిషి ప్రజాహృదయాలలో ఆయన స్థానం చెక్కు చెదరనిది. అణగారిన వర్గాల ఆశాజ్యోతి సర్దార్ గౌతు లచ్చన్న 2006 ఏప్రిల్ 19 న కన్ను మూశాడు.

# సాగర్ ఆయకట్టుకు గోదావరి జలాలు

మొదటిపేజీ తరువాయి

మోటార్ స్విచ్ ఆన్ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రైతులు ఎవరూ కూడా దిగులు పడొద్దని.. ఈ భూముల్లో పైప్‌లైన్ వేసిన మరలా పూడ్చి ఇస్తామని మంత్రి చెప్పారు. యథావిధిగా మళ్లీ వ్యవసాయం చేసుకోవచ్చని అన్నారు. పినపాకకి నీళ్లు ఇవ్వకుండా ఖమ్మంకి తీసుకెళ్లటం బాధగా ఉందన్నారు. ఎన్ని అడ్డంకులు వచ్చినా.. ఎవరు ఎటువంటి రాజకీయాలు చేసినా నెలాఖరుకు మార్కెట్లపాడు ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేస్తామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పష్టం చేశారు.

# చరిత్ర తెలుసుకుంటేనే ... భవిష్యత్ నిర్మాణం

మొదటిపేజీ తరువాయి

అడవుల్లో ఉండే ఆదివాసీలను రాజ్యం పరిధిలోకి తెచ్చి తీరని అన్యాయం చేశారన్నారు. బ్రిటీష్ పరిపాలన పోయినప్పటికీ వాళ్ల ఆలోచనా విధానాన్నే ఇప్పటికీ అమలు చేస్తున్నారని కవిత విమర్శించారు. ఇంగ్లీష్ మాట్లాడిన వాళ్లే గొప్ప అన్నట్లుగా చూస్తున్నారని.. తెలుగు భాష మాట్లాడితే తక్కువ చేసి చూస్తున్నారని మండిపడ్డారు. 'తెల్ల తోలు గొప్ప, నల్ల తోలు కాదన్నట్లుగా ప్రచారం చేసి మనలో మనల్ని శత్రువులను చేశారు' అని అన్నారు. ఆనాటి బ్రిటీష్ వాళ్ల పరిపాలన, ఆలోచనా విధానాన్నే వీడాలని కవిత పేర్కొన్నారు.

# జగ్గారెడ్డి హనుమంతుడి లాంటి వాడు

మొదటిపేజీ తరువాయి

ఓడిపోయినా ప్రజల మధ్యే జగ్గారెడ్డి తిరుగుతున్నారంటూ ప్రశంసించారు. రూ.వెయ్యి కోట్లు ఇచ్చినా జగ్గారెడ్డి లాంటి నాయకుడు దొరకరు. ఆయన్ను ఓడించడం మా దురదృష్టం. కుటుంబాన్ని కూడా వదిలేసి ప్రజల కోసం తిరిగే నేత. నాయకులకు మార్పులు వేస్తే.. నాకన్నా మంచి మార్కులు జగ్గారెడ్డికే వస్తాయి. ఇక్కడేం జరుగుతుందో నాకు తెలియదు గానీ.. జగ్గారెడ్డి ప్రజాజీవితంలో ఉండాలి'అని సీఎం వ్యాఖ్యానించారు.

# దేశంలో ఎక్కడా సన్నబియ్యం పంపిణీ లేదు

మొదటిపేజీ తరువాయి

సంగారెడ్డిలో నిర్వహించిన కొత్త స్మార్ట్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ.. 3.42 కోట్ల మందికి రూ.14800 కోట్లతో సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని చెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో 89 లక్షల రేషన్ కార్డులు ఉంటే.. వాటిని 2.80 కోట్లకు పెంచామని తెలిపారు. రేషన్ కార్డుల మంజూరు.. నిరంతర ప్రక్రియ అని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ పార్టీలోని నేతలు పదే పదే అబద్ధాలు చెబుతున్నారని మండిపడ్డారు. మేడిగడ్డ, సుందిళ్ల నుంచి చుక్క నీరు తీసుకోకుండా దేశంలోనే ఎక్కువ ధాన్యాన్ని తెలంగాణలో పండించామన్నారు. వరి కొనుగోళ్లలో రూ.90 వేల కోట్లు.. రైతుల ఖాతాల్లో వేశామని అన్నారు. ఈరోజు సంగారెడ్డి చరిత్రలోనే కాదు, తెలంగాణ చరిత్రలోనే ప్రత్యేకమైన రోజుగా నిలిచిపోనుందన్నారు. తెలంగాణ ఏర్పడ్డ తర్వాత పదేళ్లు అధికారంలో ఉన్నవాళ్లు రేషన్ కార్డులు ఇవ్వలేదని మంత్రి విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక నిరుపేదలకు రేషన్ కార్డుల్లో విప్లవాత్మక మార్పులు తెచ్చిందని వెల్లడించారు. కొత్తగా 16 లక్షల మందికి రేషన్ కార్డులు ఇచ్చామని అన్నారు. ఖా హయాంలో రేషన్ కింద దొడ్డు బియ్యం ఇచ్చారని.. అప్పుడు ఆ బియ్యాన్ని ఎవరూ తినకుండా కిలో రూ.10కి అమ్ముకునే వారని తెలిపారు. కాంగ్రెస్ వచ్చాక సన్న వడ్లకి రూ.500 బోనస్ ఇచ్చి కొనుగోలు చేసి వాటినే పంపిణీ చేస్తున్నామని చెప్పారు. నాణ్యత ఉన్న సన్న బియ్యాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం పంపిణీ చేస్తోందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ఈ రోజు చరిత్రలో పండుగలా గుర్తుండిపోతుంది. రాష్ట్రం ఏర్పడిన తర్వాత వచ్చిన ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులు ఇవ్వలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక 16 లక్షల కొత్త కార్డులు ఇచ్చాం. గతంలో రేషన్‌లో దొడ్డు బియ్యం వచ్చేవి. ఆ బియ్యాన్ని 80 శాతం మంది తినేవారు కాదు. కానీ, కాంగ్రెస్ సర్కార్ వచ్చాక సన్నబియ్యానికి రూ.500 బోనస్ ఇచ్చి కొంటున్నాం. మనిషికి ఆరు కిలోల చొప్పున ఉచితంగా సన్న బియ్యం ఇస్తున్నాం. దేశంలో మరే రాష్ట్రంలోనూ సన్నబియ్యం ఇవ్వడం లేదు. కొత్తగా దరఖాస్తు చేసుకున్నవారి అర్హతలను పరిశీలించి కార్డులు ఇస్తాం అని ఉత్తమ్ తెలిపారు. స్మార్ట్ రేషన్ కార్డు అంటే కుటుంబానికి గౌరవమని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. స్మార్ట్ రేషన్ కార్డు అంటే ఆహార భద్రత, ప్రభుత్వం ఇచ్చే ఒక గుర్తింపు అని తెలిపారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని పథకాలు ఇక్కడ అమలు చేస్తున్నామని, నియోజకవర్గానికి మూడు వేల ఇందిరమ్మ ఇళ్లు ఇస్తున్నామని చెప్పారు.

ప్రజావీక్షణం దినపత్రిక

GENERAL NEWS

3

16 ఆదివారం ఆగస్టు 2026

www.prajaveekshanam.in

# సంపాదకీయం

## హుందాతనం

## కోల్పోతున్న రాహుల్ !

రాజకీయాల్లో హుందాతనం అవసరం. సమయానుకూలంగా మంచిగా మాట్లాడేలా వ్యవహరించాలి. సమస్యలపై అవగాహన ఉండాలి. అందులోనూ ప్రతిపక్షనేతగా ఉన్న వ్యక్తికి ఇవన్నీ అవసరం. ప్రతిపక్ష నేతగా సమర్థత ఉంటేనే రాణిస్తారు. అధికారంలో ఉన్నప్పుడు ఎలాగైనా చెల్లుతుంది. కానీ ప్రతిపక్షనేతగా రాణించాలంటే ప్రజల్లో తన వ్యక్తిత్వం కూడా పెంచుకోవాల్సి ఉంటుంది. మాటలు, చేతలు అన్నీ హుందాగా ఉండేలా చూసుకోవాల్సి ఉంటుంది. లోక్‌సభలో ప్రతిపక్షనేత రాహుల్ ఈ మధ్య మరీ దిగజారి పోయారు. మాటల్లో హుందాతనం లేదు. చేతల్లో అంతకన్నా లేకుండా పోయింది. సర్కస్‌లో జోకర్‌లా, డ్రామాల్లో విదూషకుడిలా ఆయన ప్రవర్తిస్తున్న తీరు జుగుప్స కలిగిస్తోంది. లోక్‌సభలో మాట్లాడాల్సిన సమయంలో మాట్లాడరు. మాట్లాడితే పస ఉండడం లేదు. సమస్యలపై అవగాహన ఉండడం లేదు. విషయంపై పట్టు ఉండడం లేదు. ఇవన్నీ కలగలిపి రాహుల్ గాంధీ విపక్ష నేతగా పూర్తిగా విఫలం అవుతూ వస్తున్నారు. ఇటీవల వరుసగా పార్లమెంట్ సమావేశాలు దెబ్బతినడానికి ప్రధాన కారణం కూడా రాహుల్ అన్న విషయం మరచిపోరాదు. తాజాగా ఆయన చేసిన వ్యాఖ్యలు ఆయన ఎంతగా దిగజారిపోయారో అనడానికి నిదర్శనంగా నిలిచాయి. ఆలింగనాలే ప్రధాన మంత్రి మోదీ విదేశీ దౌత్యం అంటూ... లోక్‌సభ విపక్ష నేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు..ఆయన ఆహార్యం సామాన్యులకు కూడా వెగటు పుట్టించేలా ఉన్నాయి. అహంకారం హద్దులు దాటి రాహుల్ నోరుజారుతున్నారనడానికి ఇంతకన్నా నిదర్శం అక్కర్లేదు. ఇది ఓ రకంగా భారత ప్రతిష్ఠను దిగజార్చేలా ఉంది. ఇలాంటి ప్రతిపక్ష నేతను గతంలో ఎప్పుడూ చూడలేదని రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ చేసిన వ్యాఖ్యలు ముమ్మాటికీ నిజం. ఎందుకంటే భారత దౌత్యంపై రాహుల్ చేసినవి దిగజారుడు వ్యాఖ్యలు చూశాక ఇలాంటి ప్రతిపక్ష నేత ఉన్నందుకు దేశ ప్రజలు సిగ్గుపడాలి. ఆయన ప్రవర్తన ఆరోగ్యకరమైన ప్రజాస్వామ్యానికి ప్రమాదకరం. రాహుల్ వ్యాఖ్యలు విదేశాల్లో భారత్ ప్రతిష్ఠను దిగజార్చేలా ఉన్నాయి. ఎందుకంటే రాహుల్ అహంకారంతో చేసిన వ్యాఖ్యలు వ్యవహరించిన తీరు పిచ్చిగా మారుతోందనడానికి చెప్పడానికి సిగ్గుపడాల్సిన పనిలేదు. భావి భారత ప్రధాని అని కాంగ్రెస్ శ్రేణులంతా పొగడుతున్న వేళ..ఆయన భాషను, ఆహార్యాన్ని చూస్తుంటే..ఇతనూ ఒక నేతేనా అన్న సందేహం కలుగక మానదు. ఇలాంటి వారిచేతిలో భారత్ పదిలంగా ఉండగలదా అన్న భయం కలుగుతోంది. భారతదేశాన్ని నడపడానికి సుదీర్ఘ అనుభవం కావాలి. పనికిమాలిన నాటకాలు కాదు. ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వాన్ని జోకర్లని పిలవడం, మోడీని, అమిత్ షాలను కట్టగట్టి తిట్టడం పరిధికి మించిన విషయం. రాహుల్ వాడుతోన్న భాష మూర్ఖత్వాన్ని, నిరాశను తెలిజేస్తున్నాయి. ఇటలీ ప్రధాని జార్జియా మెలోనీని ఉద్దేశించి రాహుల్ చేసిన వ్యాఖ్యలు దిగజారుడు రాజకీయాలకు పరాకాష్టగా చెప్పుకోవాలి. అలాగే విదేశాల్లో వివిధ నేతలతో మోడీ ఆలింగనాలపైనా కువ్యాఖ్యలు చేశారు. నిజానికి ఓ ప్రతిపక్షనేతగా ఉన్న వ్యక్తి విదేశీ నాయకులపై రాజకీయ వ్యాఖ్యలు చేసేటప్పుడు గౌరవప్రదమైన వైఖరి ప్రదర్శించాల్సి ఉంటుంది. తానొక విపక్షనేతను అన్నది మరచి ఇలాంటి వ్యాఖ్యలు చేయడం ఆయన దిగజారుడు రాజకీయాలకు పారాకాష్టగా చూడాలి. రాహుల్‌గాంధీ భారత్ జోడో యాత్ర తరవాత ఆయన నాయకత్వం పట్ల ప్రజల్లో కొంత విశ్వసనీయతను పెంపొందించిందనడంలో సందేహం లేదు. ఆ యాత్రతో ఆయన ప్రజల మనిషిగా మారడానికి తపించారు. అయితే సార్వత్రిక ఎన్నికల అనంతరం కాంగ్రెస్‌ను మళ్లీ ఒక కుటుంబ వ్యవస్థగా మార్చేయడంతో భారత్ జోడో యాత్ర నాటి ఆదర్శం లేకుండా పోయింది. ఇప్పుడు జన్‌జి అంటూ మాట్లాడుతున్న రాహుల్ వారికి పార్టీలో అవకాశం ఇవ్వలేక పోయారు. ప్రియాంకగాంధీని వయనాడ్ నుంచి లోక్‌సభకు ఎన్నిక చేయించు కున్నారు. తల్లి సోనియాను రాజ్యసభకు పంపారు. తాను రాయబరేలి నుంచి ఎన్నికయ్యారు. ఇది కుటుంబ పార్టీ అనకుండా ఎలా ఉండగలం. వృద్ధనేతలంతా కాంగ్రెస్‌లో పాతుకు పోయారు. యువ నేతలను దరిచేరనీయకుండా చూసుకుంటున్నారు. వీరు జన్‌జీ గురించి మాట్లాడడం విడ్డూరంగా ఉంది. తాను దక్షిణాదికి ప్రాతినిధ్యం వహిస్తున్నానని, తన సోదరుడు ఉత్తరాదికి ప్రాతినిధ్యం వహిస్తున్నాడని, తద్వారా తాము ఈ సువిశాల దేశాన్ని సమైక్యం చేస్తున్నామని ప్రియాంక చెప్పుకోవడం సిగ్గుచేటు. 2024 సార్వత్రిక ఎన్నికలలో 99 సీట్లు గెలుచుకుని కాంగ్రెస్ ప్రధాన ప్రతిపక్షంగా ఆవిర్భవించడంతో రాహుల్ విధేయులు ఆయనను కాబోయే ప్రధానమంత్రి అని కీర్తించడం ప్రారంభించారు. కొందరు మేధావులు, పాత్రికేయులు కూడా ఆ కీర్తనకు వంతపాడుతూ వచ్చారు. రెండు సంవత్సరాల తరువాత ఇప్పుడు వెనుతిరిగి చూస్తే అంత సీన్ రాహుల్‌కు లేదని అనిపిస్తోంది. తాజాగా రాహుల్ చేష్టలు, వ్యాఖ్యలు ఆయనలో నాయకత్వ పటిమ లేదని నిరూపించాయి. దేశవ్యాప్తంగా అనేక రాష్ట్రాల్లో కాంగ్రెస్ క్రమంగా వెనుకపడిపోతోంది. కాంగ్రెస్ పతనాన్ని రాహుల్‌గాంధీ నిలువరించలేక పోతున్నారు. ప్రధానమంత్రి పదవి విషయంలో నరేంద్ర మోదీతో పోలిస్తే .. రాహుల్‌లో క్రమశిక్షణ, హుందాతనం, విద్యార్హతలు, నాయకత్వ నైపుణ్యాలు ఎక్కడా కనిపించవు. సమయానుకూలంగా ఏదో ఓ సమస్యపై మాట్లాడడం, విదేశాలకు చెక్కేయడం అలవాటు చేసుకున్నారు. అక్కడా భారత పరువు పోయేలా మాట్లాడడం కూడా అలవాటు చేసుకున్నారు. 'ఓటు చోరీ'పై ఇలాగే చేశారు. ప్రతిపక్ష నేతగా ప్రధాని కన్నా ఎక్కువ కష్టపడాలి. ఎక్కువగా కృషి చేయాలి. యూపీఏ అధికారంలో ఉన్న పది సంవత్సరాలలో రాహుల్ మంత్రిపదవిని చేపట్టేందుకు అంగీకరించలేదు. దీంతో ఆయనకు అధికారంలో ఉండడం ఎలా అన్నది కూడా తెలియదు. ప్రస్తుత కల్లోల అంతర్జాతీయ పరిస్థితులలో ఈ సువిశాల దేశానికి ప్రభావశీల ప్రధానమంత్రి కాగలరని భారతీయ ఓటర్లు మాత్రం ఎలా నమ్ముతారు. గతంలో చేసిన తప్పుల నుంచి పాఠాలు నేర్చుకోలేని రాహుల్, ఇప్పటికీ పదేపదే అవే తప్పులు చేయడంతో పాటు, రాజకీయ హుందాను కోల్పోతున్నారు. 2019లో మోదీకి వ్యతిరేకంగా రాహుల్ నిర్వహించిన 'చౌకీదార్ చోర్' ప్రచారం ఘోరంగా విఫలమవడమే కాకుండా కాంగ్రెస్‌నే ఎదురు దెబ్బతీసింది. అయినప్పటికీ పాలనా వైఫల్యాలు లేదా తన సొంత పార్టీని గ్రామస్థాయి నుంచి పటిష్ఠం చేయడంపై దృష్టి పెట్టకుండా ప్రధాన మంత్రిపై వ్యక్తిగత విమర్శలు చేయడం ద్వారా మరింతగా దిగజారిన నేతగా ప్రజల్లో చులకన భావం మూటకట్టుకుంటున్నారు. ఇలాంటి వ్యక్తి నిజానికి ప్రతిపక్ష నేతగా కూడా పనికిరాడు. ఇక ప్రధానిగా కావాలనుకంటున్న ఇతనికి వందిమాగధులు చేస్తున్న పొగడ్తలతో ఉబ్బిపోవడం తప్ప మరోటి తెలియడం లేదు. స్వయం ప్రకటితంగా ఇక తానే భావి ప్రధాని అనుకోవడంతో వచ్చిన మానసిక వైకల్యంగా చూడాలి. వీటిని అధిగమించితే తప్ప సమర్థనేతగా రాహుల్ రాణించడం కష్టం.

# విశేష ప్రజాదరణ పొందిన ప్రజానాయకుడు అటల్ బిహారీ వాజ్‌పేయి

### - బీజేపీ తరపున ప్రధాన మంత్రి పదవిని పొందిన మొదటి నాయకుడు

### - నేడు భారత మాజీ ప్రధాని, భారతరత్న వాజ్‌పేయి వర్ధంతి




విశేష ప్రజాదరణ పొందిన ప్రజానాయకుడు భారత మాజీ ప్రధాని భారతరత్న అటల్ బిహారీ వాజ్‌పేయి. ఆయన డిసెంబర్ 25,1924 న గ్వాలియర్ లోని ఒక మధ్యతరగతి బ్రాహ్మణ కుటుంబంలో జన్మించాడు. ఆయన తల్లిదండ్రులు కృష్ణాదేవి, కృష్ణబిహారీ వాజపేయి. అటల్ బిహారీ వాజ్‌పేయి భారతీయ జనతా పార్టీ తరపున ప్రధాన మంత్రి పదవిని పొందిన మొదటి నాయకుడు. ఈయన బ్రహ్మచారి. ఇతను మొదటిసారిగా రెండవ లోక్‌సభ కు ఎన్నికైనారు. మధ్యలో 3వ మరియు 9వ లోక్‌సభలకు తప్పించి 14వ లోక్ సభ ముగిసేవరకు పార్లమెంటుకు ప్రాతినిధ్యం వహించారు. ఆయన రెండుసార్లు రాజ్యసభకు కూడా ఎన్నికైనారు. 1968 నుండి 1973 వరకు జనసంఘ్ పార్టీ కి అధ్యక్షుడిగా పనిచేసి, 1980 నుండి 1986 వరకు భారతీయ జనతా పార్టీకి వ్యవస్థాపక అధ్యక్షుడిగా పనిచేశారు. 1996 లో తొలిసారిగా ప్రధానమంత్రి పదవి యోగం లభించినా అది 13 రోజులకే పరిమితమైంది. 1998 లో రెండో పర్యాయం ప్రధానమంత్రి పదవి పొంది 13 మాసాలు పాలించారు. 1999 లో 13వ లోక్‌సభ ఎన్నికల అనంతరం మరోసారి ప్రధానమంత్రి పదవి చేపట్టి 2004 వరకు పదవిలో ఉన్నారు. జాతీయ రహదారుల అభివృద్ధి ప్రాజెక్టు, ప్రధాన మంత్రి గ్రామ సడక్ యోజన, సర్వ శిక్షా అభియాన్ వంటి ముఖ్యమైన సంస్కరణలు ఆయన హయాంలో అమలు చేయబడ్డాయి. అమెరికా అధ్యక్షుడు బిల్ క్లింటన్‌తో కలిసి చారిత్రక దార్శనిక పత్రంపై పనిచేయడం ద్వారా, ఆయన అమెరికాతో సంబంధాలను మెరుగుపరిచారు. హిందూత్వ ఎజెండాను ముందుకు తీసుకెళ్లాలని ఆర్‌ఎస్‌ఎస్ ఒత్తిడి చేస్తున్నప్పటికీ, వాజ్‌పేయి సంకీర్ణ పాలనపై దృష్టి సారించారు. తన పదవీకాలంలోనే భారత్ పోఖ్రాన్ అణు పరీక్షలను చేపట్టింది. 1999 కార్గిల్ యుద్ధంలో కూడా ఆయన తన దేశాన్ని విజయపథంలో నడిపించారు. ఢిల్లీ-లాహోర్ బస్సు సర్వీసును ప్రారంభించడం మరియు లాహోర్ డిక్లరేషన్‌పై సంతకం చేయడంతో పాటు, ఆయన పాకిస్తాన్‌తో శాంతి కార్యక్రమాలను కూడా ప్రారంభించారు. అలుపెరుగని ఈ రాజకీయ నాయకుడికి 1994 లో ఉత్తమ పార్లమెంటేరియన్ అవార్డు లభించింది. మొదటి కాంగ్రేసేతర ప్రభుత్వమైన మొరార్జీ దేశాయ్ మంత్రివర్గంలో విదేశీ వ్యవహారాల శాఖను నిర్వహించారు. ఆయన అనారోగ్య కారణాలవళ్ళ క్రియాశీల రాజకీయాలనుండి తప్పుకున్నారు. ఆయన దేశానికి చేసిన విశేష సేవలకు గానూ భారత ప్రభుత్వం డిసెంబర్ 24, 2014 లో భారతరత్న పురస్కారాన్ని ప్రకటించారు. ఆయన పుట్టినరోజు అయిన డిసెంబర్ 25 ను సుపరిపాలనా దినం గా భారత ప్రభుత్వం ప్రకటించింది. వాజ్‌పేయీకి రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ చేతుల మీదుగా దేశ అత్యున్నత పౌర పురస్కారం 'భారతరత్న' మార్చి 27 2015 న ప్రదానం చేశారు. అనారోగ్యంతో పూర్తిగా మంచంపై ఉన్న వాజ్‌పేయీకి భారత రత్న ప్రదానం చేయడానికి స్వయంగా రాష్ట్రపతే వాజ్‌పేయీ నివాసానికి తరలి వచ్చారు. ఈయన 93 సంవత్సరాల వయస్సులో ఆగస్టు 16, 2018 న తీవ్ర అనారోగ్యంతో ఆసుపత్రిలో మృతి చెందారు. వాజ్‌పేయి ఒక వివేకవంతమైన రాజకీయ నాయకుడిగా, నిస్వార్థ సామాజిక కార్యకర్తగా, శక్తివంతమైన వక్తగా, కవిగా మరియు సాహిత్యకారుడిగా ఎల్లప్పుడూ గుర్తుండిపోతారు.

# మంథని మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాం

### -మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతాం

### -మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్

### -మంథని మున్సిపల్ కార్యాలయములో ఘనంగా స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలు





**మంథని ప్రతినిధి, ప్రజా విక్షణం, ఆగస్టు 15:**

మంథని మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని,రాష్ట్ర మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు సహకారంతో ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతామని మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్ పేర్కొన్నారు. 80వ స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా శనివారం మంథని మున్సిపల్ కార్యాలయములో స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్ జాతీయ జెండాను ఎగర వేయగా అందరూ జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్ మాట్లాడుతూ మంథని పట్టణాన్ని మరింత సుందరంగా, పరిశుభ్రంగా, సౌకర్యవంతంగా తీర్చిదిద్దడంతో పాటు ప్రజల అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతులను మెరుగుపరచడమే మున్సిపాలిటీ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. మంథని పట్టణ అభివృద్ధిలో భాగంగా రోడ్ల విస్తరణ, నూతన మార్కెట్ నిర్మాణం, 50 పడకల ఆసుపత్రి నిర్మాణం, పుష్కరాల సందర్భంగా ప్రత్యేక రోడ్ల నిర్మాణం, గోదావరి నది వద్ద ఘాట్ల ఏర్పాటు, ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ, చేయూత పెన్షన్లు తదితర పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల గురించి చైర్మన్ శ్రీనివాస్ వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎన్.మనోహర్, మున్సిపల్ వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి, పాలక సభ్యులు కుర్ర లింగయ్య, మాచిడి రాజు గౌడ్, మద్దికట్ల స్రవంతి, పోతరబోయిన శ్రీలత, జంబోజు శ్రీమతి, మారుపాక నిహా రిక, యేల్లంకి వంశీధర్ ఇతర ప్రజా ప్రతి నిధులు, నాయకులు, మున్సిపల్ సిబ్బంది, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# కన్నాల గ్రామంలో బెల్ట్ షాపులపై నిషేధం

### -స్వతంత్ర దినోత్సవ సందర్భంగా గ్రామ సభలో జీపీ పాలకవర్గం ఏకగ్రీవ తీర్మానం

### -ఆదర్శంగా నిలువనున్న కన్నాల గ్రామపంచాయతీ



**మంథని ప్రతినిధి, ప్రజా విక్షణం, ఆగస్టు 15:**

80వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని మంథని మండలం కన్నాల గ్రామపంచాయతీ పాలకవర్గం తమ గ్రామంలో మద్యం బెల్టు షాపులను నిషేధించి ఆదర్శంగా నిలిచింది. కన్నాల గ్రామ సర్పంచ్ గుడిసె గట్టయ్య యాదవ్ అధ్యక్షతన శనివారం స్వతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని కన్నాల గ్రామపంచాయతీ పరిధిలో బెల్టు షాపుల ద్వారా మద్యపాన అమ్మకాలు నిషేధించడం పై గ్రామ సభ నిర్వహించారు. కన్నాల గ్రామపంచాయతీ పరిధిలో బెల్టు షాపుల ద్వారా మద్యపాన అమ్మకాల నిషేధం పై గ్రామసభలో గ్రామ ప్రజలందరూ పూర్తిస్థాయిలో మద్దతు ఇచ్చారు. దీనికిగాను గ్రామంలోని అక్రమ మద్యం అమ్మకదారులకు స్వతంత్ర దినోత్సవమైన శనివారం నుండి 15 రోజుల వరకు గడువు విధించారు. సెప్టెంబర్ 1 నుండి గ్రామంలో పూర్తిస్థాయిలో గ్రామంలో బెల్ట్ షాపుల ద్వారా మద్యం గాని నిషేధిత గుడుంబా, డ్రగ్స్ వంటి మత్తు పానీయాలు బందు చేయడానికి గ్రామపంచాయతీ పాలకవర్గం గ్రామ ప్రజల సమక్షంలో తీర్మానం చేశారు. అక్రమంగా ఎవరైన గ్రామంలో మద్యం అమ్మినచో రూ.50వేల జరిమానా కట్టవలసిందిగా నిబంధనలు విధించారు. గ్రామ ప్రజల సమక్షంలో గ్రామపంచాయతీ పాలకవర్గం ఏకగ్రీవంగా తీర్మానించి ఆమోదించారు. ఇట్టి తీర్మాన కాపీలను సంబంధిత మంథని పోలీస్ స్టేషన్ లో ఏఎస్ఐ మల్లయ్య కు, ఎక్సైజ్ కార్యాలయం మంథని సిబ్బందికి అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుడిసే గట్టయ్య యాదవ్, ఉప సర్పంచ్ గాదె దివ్య సంజీవ్ రెడ్డి ,వార్డు సభ్యులు ముస్కుల కృష్ణవేణి, చంద్రు పద్మ ,వంగల కీర్తన, రామగిరి సంపత్, కావటి రజిత, పరుషవేనా అనిల్ ,తోట శ్రావణ్ లతో పాటు గ్రామ ప్రజలు బెల్లంకొండ పుల్లారెడ్డి, ముస్కుల రమేష్ రెడ్డి, పోయిల శ్రీనివాస్,శ్రీ వెంకటేశ్వర యూత్ సభ్యులు దాసరి మహేందర్, మంథని సురేష్, గుడిసె వంశీ , కురుమ శేఖర్ గౌడ్ అధిక సంఖ్యలో గ్రామ ప్రజలు మహిళలు పాల్గొన్నారు.

ప్రజావీక్షణం
దినపత్రిక

# కొండుబోట్లవారిపాలెం సచివాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు





బాపట్ల : ఆగష్టు 15 ( ప్రజా వీక్షణం )

శనివారం బాపట్ల మండలం కొండుబోట్లవారిపాలెం గ్రామ సచివాలయంలో 80 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు కూటమి నాయకులు మాట్లాడుతూ.....ఆనాడు దేశం కోసం పోరాటం చేసిన ఎందరో మహానుభావుల త్యాగఫలమే ఈ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ మహిళా ప్రధాన కార్యదర్శి పల్లం సరోజినీ,జనసేన పార్టీ బాపట్ల అసెంబ్లీ నియోజకవర్గ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ,టీడీపీ బాపట్ల జిల్లా కార్యదర్శి కూచిపూడి ఝూన్సీరాణి ,టీడీపీ బాపట్ల అసెంబ్లీ నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు చెన్నూపాటి హైమావతి,బాపట్ల పట్టణ కార్యదర్శి షేక్ నజ్మా,టీడీపీ గ్రామ పార్టీ అధ్యక్షులు ఎం కొండలు, సచివాలయ కార్యదర్శి ఝూన్సీరాణి ,అంగన్వాడీ ఉపాధ్యాయులు,ఆయాలు ,విద్యార్థులు,సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆకట్టుకున్న విద్యార్థులు విన్యాసాలు..

దేవరకద్ర ఆగస్టు 15 ప్రజా వీక్షణం

80 స్వాతంత్రం దినోత్సవం సందర్భంగా శనివారం దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలోని స్థానిక తహసిల్దార్ కార్యాలయం ఆవరణలో అనుష హై స్కూల్ కాన్వెంట్ కు చెందిన విద్యార్థులు చేసిన పలు విన్యాసాలు అక్కడున్న వాళ్ళని ఎంతో ఆకట్టుకున్నాయి. అలాగే విద్యార్థులు చేసిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు కూడా ఎంతో ఆకట్టుకున్నాయి. విద్యార్థులు చేసిన విన్యాసాలను ఉప తహసిల్దార్ దీపిక తిలకించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ మణెమ్మ, పాఠశాల ఉపాధ్యాయులు విశ్వ ప్రభ,సరస్వతి, ఇందు, బిందు, మహేశ్వరి, మంజుల, మమత, కల్పన, లలితా,శశికళ, కృష్ణ,విద్యార్థులు పాల్గొన్నారు.



# జిల్లా జడ్జిని మర్యాదపూర్వకంగా కలిసిన పాత్రికేయ బృందం..

దేవరకద్ర ఆగస్టు 15 ప్రజా విక్షణం

80 స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా శనివారం దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలోని స్థానిక జూనియర్ సివిల్ కోర్టు జడ్జి శ్రవణ్ కుమార్ ను మర్యాదపూర్వకంగా దేవరకద్ర మండల టి యు డబ్ల్యూ జె 143 మరియు టి యు డబ్ల్యూ జె ఐ జె యు పాత్రికేయ బృందం అధ్యక్షులు ఉపాధ్యక్షులు సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్, ప్రాణేష్ చారి, ప్రొద్దుటూరు శ్రీనివాసులు, రమేష్, షఫీ,ఎల్లప్ప, రాజేంద్ర గౌడ్, రఘువీర్, యాకూబ్, గోపనపల్లి శ్రీనివాసులు, సంతోష్, ప్రశాంత్, నారాయణ, అడ్వకేట్ రత్నం,తదితరులు పాల్గొన్నారు.



# దేవరకద్రలో ఘనంగా 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు..





దేవరకద్ర ఆగస్టు 15 ప్రజా విక్షణం

దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలో శనివారము విద్యార్థులు ప్రజలు రాజకీయ నాయకులు అధికారులు 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ కార్యాలయం పాఠశాలలు మూడు రంగులతో అలంకరణ చేశారు. జూనియర్ సివిల్ కోర్టు వద్ద జడ్జి శ్రావణ్ కుమార్, పోలీస్ స్టేషన్ వద్ద ఎస్సై భాస్కర్ రెడ్డి, మున్సిపల్ కార్యాలయం వద్ద మున్సిపల్ చైర్పర్సన్ దమయంతి గోవర్ధన్ రెడ్డి, ఇందిరాగాంధీ కట్ట సమీపంలో అటు ప్రదీప్ కుమార్ గౌడ్, ఇటు ఫారుక్ అలీ, ప్రభుత్వ ఆసుపత్రి వద్ద వైద్య అధికారి శరత్ చంద్ర, టిఆర్ఎస్ పార్టీ కట్ట వద్ద బాలరాజ్, ఎంఈఓ కార్యాలయం వద్ద ఎంఈఓ బలరాం, ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీడీవో శ్రీనివాసరావు,తాహ సిల్దార్ కార్యాలయం వద్ద తాహ సిల్దార్ మమ్మద్ హర్షద్, ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద ప్రిన్సిపల్ ఊర్మిళ, అనుష హై స్కూల్ కాన్వెంట్ వద్ద ప్రిన్సిపల్ మణెమ్మ తిప్పారెడ్డి, వాణి శిశు మందిర్ వద్ద వసంత సుధాకర్ రెడ్డి, తపవన్ పాఠశాల వద్ద నిరంజన్ రెడ్డి, అంగన్వాడి కేంద్రాల వద్ద ఉపాధ్యాయులు రైతు వేదిక భవనం వద్ద వ్యవసాయ అధికారి రాజేంద్ర అగర్వాల్, మార్కెట్ కార్యాలయం వద్ద సెక్రెటరీ జయలక్ష్మి,వివిధ కార్యాలయాల్లో జాతీయ జెండాలను ఎగురవేశారు.

# తాసిల్దారును కౌన్సిలర్లను సన్మానించిన అన్ని సంఘాల నాయకులు..

దేవరకద్ర ఆగస్టు 15 ప్రజా విక్షణం

8వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా శనివారము దేవరకద్ర మున్సిపల్ ఎన్నికలలో ఎస్సీ, ఎస్టీ, బీసీ కులాల నుండి కౌన్సీలర్లు గా ఎన్నుకోబడిన వారిని పార్టీలకు అతీతంగా తెలంగాణ రాష్ట్ర కురుమ యాదవుల సంఘాల మరియు హరిజన గిరిజన సంఘాల నాయకులు అందరు కలిసి తాహసిల్దార్ కార్యాలయం వద్ద నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్లకు మరియు తాహసిల్దార్ మహమ్మద్ హర్షద్ కు శాలువాలతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమములో, రాష్ట్ర మాదిగ దండోరా కార్యదర్శి దొబ్బలి, అంజి , ఇస్కిళ్ల వెంకట్రములు, చెన్నప్ప , రామంజి, జగన్, మరియు కూర్వ సంఘము నాయకులు రాష్ట్ర కురుమ సంఘం ఉపధ్యక్షుడు కే వీ రాజూ, జి, రాంపండు,కే, హనుమంతు అంజి, వీరేశ్ తదితరులు పాల్గొన్నారు.



# స్వాతంత్ర్య వేడుకలతో మార్మోగిన కామవరపుకోట తపస్య గ్లోబల్ స్కూల్ జూనియర్ కాలేజ్



## “భారతదేశ భవిష్యత్తు విద్యార్థుల చేతిలోనే ఉంది” - తపస్య గ్లోబల్ స్కూల్ జూనియర్ కాలేజ్ యాజమాన్యం జగన్

ఏలూరు జిల్లా, కామవరపుకోట:ఆగష్టు 15(ప్రజా వీక్షణం)

దేశం మొత్తం దేశభక్తి భావాలతో ఉర్రూతలూగుతున్న వేళ... కామవరపుకోటలోని ప్రఖ్యాత తపస్య గ్లోబల్ ఎడ్యుకేషనల్ సొసైటీ స్కూల్ ఆవరణంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అత్యంత వైభ వంగా, ఘనంగా జరిగాయి. ఈ వేడు కల్లో భాగంగా పాఠశాల యాజ మాన్యం జగన్ మాట్లాడుతూ... మన పాఠశాల ప్రాంగణంలో దేశ స్వాతంత్ర్య వేడుకలను జరుపుకోవడం తనకు ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ, వారి ఆశయ సాధన కోసం నేటి విద్యార్థులు అంకితభావంతో పనిచేయాలని, భారతదేశ భవిష్యత్తు విద్యార్థుల చేతిలోనే ఉందని ఆయన ఉద్ఘాటించారు. ఈ వేడుకల్లో భాగంగా పాఠశాల ప్రాంగణంలో త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి, జాతీయ గీతాలాపనతో ఘనంగా



వందనం సమర్పించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన దేశభక్తి గీతాలు, సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా మహాత్మా గాంధీ, భగత్ సింగ్, అల్లూరి సీతారామరాజు తదితర మహాపురుషుల వేషధారణల్లో చిన్నారి విద్యార్థులు చేసిన ప్రదర్శనలు వేడుకలకే ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. అనంతరం వివిధ పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఘనంగా బహుమతులు అందజేయటం జరిగింది.
అలాగే ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు పెద్ద ఎత్తున పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు అంతేకాకుండా చివరగా అందరికీ మిఠాయిలు పంపిణీ చేయడంతో పాఠశాల ప్రాంగణంలో పండుగ వాతావరణం నెలకొంది.



# రెల్లికాలనీ ప్రాధమిక పాఠశాలలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న రజని

బాపట్ల : ఆగష్టు 15 ( ప్రజా వీక్షణం )

బాపట్ల పట్టణంలోని రెల్లికాలనీ నందు ఉన్న మునిసిపల్ ప్రాథమిక పాఠశాలలో శనివారం జరిగిన 80 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆహ్వానం మేరకు సమాజ సేవకురాలు బండ్రెడ్డి రజని పాల్గొన్నారు. విద్యార్థులందరికీ జాతీయ జెండాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్బంగా రజని మాట్లాడుతూ...నేటి బాలలే రేపటి పౌరులు కాబట్టి విద్యార్థులందరూ బాగా చదువుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు లక్ష్మి,విద్యార్థులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## గద్వాల జిల్లా ఓబీసీ అబ్జర్వర్ శ్రీనివాసులును సన్మానించిన జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు..

దేవరకద్ర ఆగస్టు 15 ప్రజా వీక్షణం

80వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా శనివారము జిల్లా కేంద్రంలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్ జెండా ఆవిష్కరణ చేశారు. తదుపరి తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఓబీసీ రాష్ట్ర వైస్ చైర్మన్ గద్వాల్ జిల్లా ఓబీసీ అబ్జర్వర్ మరియు దేవరకద్ర మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు రాజమూర్ శ్రీనివాసులు నియమించినందుకు ఆయనను జిల్లా అధ్యక్షులు శాలువాతో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ ఉపాధ్యక్షులు బెక్కరి మధుసూదన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సాయిబాబా, దోమ పరమేశ్వర్, కాంగ్రెస్ నాయకులు హరినాథ్, చందు యాదవ్, చంద్రశేఖర్, బండి మల్లేష్, మురళీధర్ గౌడ్, చంద్రయ్య,తదితరులు పాల్గొన్నారు.




## పెద్ద రాజమూర్ లో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు..

దేవరకద్ర ఆగస్టు 15 ప్రజా వీక్షణం

మండల పరిధిలోని పెద్ద రాజమూర్ గ్రామంలో ఉన్న యుపిఎస్ పాఠశాలలో 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు శనివారము ఘనంగా నిర్వహించడం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి. కవిత తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారత దేశానికి స్వాతంత్రం రావడం కోసం ఎంతో మంది మహానుభావులు ప్రాణ త్యాగం చేసి, జైలు శిక్షల అనుభవించి, ఎన్నో కష్టాలు, నష్టాలను ఎదుర్కొని మన దేశం నుండి బ్రిటిష్ వారిని ప్రాలదోలినారు, ఈ రోజు మనమందరం ఇంత స్వేచ్ఛగా,స్వతంత్రంగా కలిసి మెలిసి ఉన్నామంటే వారి ప్రాణ త్యాగం ,పోరాట ఫటిమ అని వారు తెలియజేశారు. ఈ సందర్భంగా నైనా వారి పేర్లను స్మరించుకుందాం మహాత్మా గాంధీ, సర్దార్ వల్లభాయ్ పటేల్, భగత్ సింగ్, ఝాన్సీ లక్ష్మీబాయి, అల్లూరి సీతారామరాజు, పండిట్ జవహర్



లాల్ నెహ్రూ, సుభాష్ చంద్రబోస్ వంటి వారి పేర్లను మరియు ఇంకా చాలా మంది పేర్లను గుర్తించుకోవాలని, స్మరించుకుందాం అని వారు కొనియాడారు. జాతీయ నాయకులు, స్వాతంత్రం కోసం పోరాడిన నాయకుల వేషధారణలో విద్యార్థులు పాల్గొనడం ప్రత్యేక



ఆకర్షణగా నిలిచిందని గ్రామ సర్పంచ్ ఏ ఏ పి సి చైర్మన్, గ్రామ పెద్దలు తెలియా జేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి. కవిత, ఉపాధ్యాయులు కె.శంకర్, కె వెంకటేశ్వర్లు సర్పంచ్ బి. భాస్కర్ రెడ్డి, ఏ ఏ పీ సి చైర్మన్ బి. మంగమ్మ, ఉప సర్పంచ్ కుమ్మరి శంకర్ , వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, యువజన సంఘం సభ్యులు, గ్రామ మహిళ కమిటీ సభ్యులు, అంగన్వాడీ టీచర్, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

బాపట్ల : ఆగష్టు 15 ( ప్రజా వీక్షణం )

బాపట్ల పట్టణం ఎన్జీఓ హోం ఎదురు ఉన్న మినీ జంతర్ మంతర్ సెంటర్ నందు శనివారం బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో 80 వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్బంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో బహుజన సమాజ్ పార్టీ మహిళా అధ్యక్షురాలు పాలపర్తి శాంతమ్మ మరియు బహుజన శక్తి రాష్ట్ర అధ్యక్షులు శీలం రోజన్ బాబు చేతుల మీదుగా జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్బంగా బహుజన సమాజ్ పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు గుదే రాజారావు మాట్లాడుతూ.....1947లో మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చిందని,కానీ ప్రతి పేదవాడికి గౌరవం,ప్రతి మహిళకు భద్రత,ప్రతి దళితుడికి,ప్రతి బహుజనుడికి సమాన హక్కులు,ప్రతి పౌరుడికి న్యాయం లభించినప్పుడే స్వాతంత్ర్యనికి పూర్తి అర్థం ఉంటుందన్నారు.డాక్టర్ : బీ ఆర్ అంబేద్కర్ మనకు అందించిన భారత రాజ్యాంగం కేవలం ఒక పుస్తకం కాదు అని,అది మన స్వేచ్ఛకు,సమానత్వానికి,సామజిక న్యాయానికి ఒక రక్షణ కవచం అని తెలిపారు.ఈ స్వాతంత్ర్య దినోత్సవం సందర్బంగా అన్యాయాన్ని ప్రశ్నిద్దాం,అవినీతిని ఎదిరిద్దాం,కుల,మత,వర్గ వివక్షకు వ్యతిరేకంగా నిలుద్దాం,రాజ్యాంగాన్ని కాపాడుదాం,ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేద్దాం అనే ఒక సంకల్పం చేద్దాం అన్నారు.ఈ కార్యక్రమంలో బహుజన సమాజ్ పార్టీ బాపట్ల జిల్లా కార్యదర్శి నల్లమోతు శామ్యూల్ జాన్సన్,బాపట్ల మండలం అధ్యక్షులు కోపూరు రాజారావు,సీపీఎం పార్టీ నాయకులు దాసి నాగేశ్వరరావు,సీపీఎం రైతు కూలీ సంఘం నాయకులు చీరాల సత్యనారాయణ రెడ్డి,వీసీకె పార్టీ నాయకులు ఉదయ్ భాస్కర్,బహుజన నాయకులు సంజీవరావు,దళిత నాయకులు నాగమల్లేశ్వరరావు,బీసీ నాయకులు దర్శి సింగయ్య,టీ.రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.



## తాడేపల్లిగూడెం వైఎస్ఆర్సిపి కార్యాలయంలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవం

### జెండా ఆవిష్కరించిన నియోజకవర్గ సమన్వయకర్త వడ్డి రఘురామ్ నాయుడు

తాడేపల్లిగూడెం ప్రతినిధి ఆగస్టు 15

(ప్రజా వీక్షణం)

తాడేపల్లిగూడెం పట్టణంలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో భారత దేశ 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. నియోజక వర్గ సమన్వయకర్త వడ్డి రఘురామ్ నాయుడు జాతీయ జెండా ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎందరో మహానుభావుల ప్రాణత్యాగాల ఫలితంగా స్వాతంత్ర్యం సిద్ధించిందని తెలిపారు. ఈ స్వేచ్ఛ స్వాతంత్రాలను ఎల్లప్పుడూ కాపాడుకుంటూ భవిష్యత్ తరాలవారికి స్వాతంత్ర ఫలాలు అందేవిధంగా కృషిచేయాలన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన స్వాతంత్ర్య సమరయోధులకు ఘన నివాళులు అర్పించారు. స్వాతంత్ర్యానికి అసలైన అర్థం ప్రతి పేదవాడికి గౌరవంగా జీవించే హక్కు, సమాన అవకాశాలు, సామాజిక న్యాయం కల్పించడమేనని చెప్పారు. దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి చూపించిన “ప్రజల సంక్షేమమే పాలనకు కేంద్రబిందువు” అనే ఆలోచనను వైఎస్సార్‌సీపీ ఎప్పటికీ ముందుకు తీసుకెళ్తుందని, వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వంలో అమలు చేసిన సంక్షేమ పథకాల ద్వారా పేదలు, మహిళలు, రైతులు, విద్యార్థులు, సామాజికంగా వెనుకబడిన వర్గాలకు న్యాయం జరిగిందని గుర్తుచేశారు. సంక్షేమం, సామాజిక న్యాయం, విద్య, వైద్యం, రైతు సంక్షేమం వంటి అంశాలకు గత వైఎస్సార్‌సీపీ ప్రాధాన్యం ఇచ్చిందన్నారు. పేదల సంక్షేమం రాష్ట్ర అభివృద్ధి రెండూ సమాంతరంగా పాలన సాగిందన్నారు.



కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అన్ని వర్గాలకు అన్యాయం జరుగుతుందని ఎద్దేవాచేశారు. కూటమి పాలనలో కనీసం పేదల పక్షాన మాట్లాడే స్వతం త్రం కూడా లేకుండా పోయిం దని, అక్రమ కేసులు, అరెస్టులుతో ప్రజలను భయభ్రాంతు లకు గురి చేస్తుందని దుయ్యబట్టారు. సామాజిక న్యాయం, ప్రజాస్వామ్య పరిరక్షణ, పేదల సంక్షేమం, రాష్ట్ర హక్కుల కోసం వైఎస్సార్‌సీపీ పోరాటం కొనసాగిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ జడ్పిటిసిలు, ఎంపీటీసీలు, రాష్ట్ర, జిల్లా నాయకులు, వివిధ అనుబంధ కమిటీ సభ్యులు, వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు అభిమానులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## చింతలపూడిలో ఘనంగా 80వ స్వాతంత్ర్య వేడుకలు..

### వైద్యాధికారి డాక్టర్ ఎస్.కె. ఆఫ్రిన్ తో కలిసి జాతీయ జెండా ఆవిష్కరించిన ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్!

చింతలపూడి: ఆగష్టు 15 (ప్రజా వీక్షణం)

చింతలపూడి పట్టణ ఆరోగ్య కేంద్రం మరియు మలేరియా సబ్ యూనిట్ కార్యాలయం ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర్య వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు చింతలపూడి నియోజకవర్గ ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ ముఖ్య అతిథిగా విచ్చేసి, పట్టణ ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఎస్.కె. ఆఫ్రిన్ మరియు మలేరియా సబ్ యూనిట్ అధికారి ఎన్.ఏ. ప్రసాద్ లతో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించి త్రివర్ణ పతాకానికి ఘనంగా వందనం సమర్పించారు.ఈ వేడుకల్లో వైద్యాధికారి డాక్టర్ ఎస్.కె. ఆఫ్రిన్ ప్రత్యేక అతిథులను ఘనంగా ఆహ్వానించి, ప్రజలకు మరింత మెరుగైన, నాణ్యమైన వైద్య సేవలను అంకితభావంతో అందించడమే తమ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ మాట్లాడుతూ.. దేశం కోసం ప్రాణాలర్పించిన మహనీయుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్.ఎల్.హెచ్.పి.లు, హెల్త్ అసిస్టెంట్లు, ఎ.ఎన్.ఎం.లు, ఆశా కార్యకర్తలు మరియు ఇతర వైద్య సిబ్బంది, స్థానిక నాయకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొని జాతీయ స్ఫూర్తిని చాటుకున్నారు



## అంకంపాలెం గ్రామంలో తీవ్ర కలకలం :...





### విషపూరిత నీరు తాగి 13 మంది చిన్నారులు అస్వస్థత

### ఆసుపత్రిలో చిన్నారులను పరామర్శించిన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు.. మెరుగైన వైద్యం అందించాలని అధికారులకు ఆదేశం!

జంగారెడ్డిగూడెం, ఆగస్టు 15:(ప్రజా వీక్షణం)

ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండలం పి. అంకంపాలెం గ్రామంలో తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది. పంచాయతీ మంచినీటి ట్యాంకులో దుండగులు విషపూరిత రసాయనాలు కలపడంతో, ఆ కలుషిత నీటిని తాగి 13 మంది చిన్నారులు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. ప్రస్తుతం వీరంతా జంగారెడ్డిగూడెం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ దారుణ ఘటనపై సమాచారం అందుకున్న పోలవరం నియోజకవర్గ శాసనసభ్యులు (ఎమ్మెల్యే) చిర్రి బాలరాజు వెంటనే స్పందించారు. హుటాహుటిన జంగారెడ్డిగూడెం ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకున్న ఆయన, అక్కడ చికిత్స పొందుతున్న చిన్నారులను పరామర్శించారు.అలాగే ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న చిన్నారుల ఆరోగ్య పరిస్థితిని ఎమ్మెల్యే చిర్రి బాలరాజు స్వయంగా వైద్యులను అడిగి తెలుసుకున్నారు. వారికి అందుతున్న వైద్య సేవలు, చికిత్స విధానం, అవసరమైన మందుల లభ్యతపై ఆరా తీశారు. చిన్నారులకు ఎలాంటి ప్రాణాపాయం కలగకుండా మెరుగైన వైద్యం అందించాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. అస్వస్థతకు గురైన చిన్నారుల తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులను కలిసి ఎమ్మెల్యే ధైర్యం చెప్పారు. ప్రభుత్వపరంగా బాధితులకు అన్ని విధాలా అండగా ఉంటామని, చిన్నారులు పూర్తిగా కోలుకునే వరకు వారి ఆరోగ్య పరిస్థితిపై నిరంతరం పర్యవేక్షణ ఉంటుందని భరోసా ఇచ్చారు. చిన్నారులు త్వరగా కోలుకోవాలని ఆయన ఆకాంక్షించారు.గ్రామంలో తాగునీటి ట్యాంకులో విషపూరిత రసాయనాలు ఎలా కలిశాయనే విషయంపై సమగ్రంగా విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. గ్రామ ప్రజలకు సురక్షితమైన తాగునీరు అందేలా తక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. నీటి నమూనాలను పరీక్షించి, పూర్తి స్థాయిలో పరిస్థితిని పరిశీలించాలని అధికారులను కోరారు.అలాగే ప్రజల ఆరోగ్యానికి సంబంధించిన విషయంలో ఎలాంటి నిర్లక్ష్యాన్ని సహించేది లేదని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. పి. అంకంపాలెం గ్రామంలో ప్రజలకు సురక్షితమైన తాగునీరు అందించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకునేలా అధికారులతో సమన్వయం చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు బండారు అనిల్, నాలి శ్రీనివాస్, సంకుల రామకృష్ణ, రూపా సత్యనారాయణ, పద్దం వెంకట కృష్ణ, సింగూలూరి ఏసుబాబు, శివ కుమార్, చిరంజీవి, మారిశెట్టి సాయి, జట్ల సత్యనారాయణ, నవీన్, గణేష్, రాయి సుబ్బారావు, వనమా రాంబాబు తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు.

# ఆయుష్ సేవలపై విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి ప్రశంసలు

## పోలీస్ పెరేడ్ గ్రౌండ్స్‌లో ఆయుష్ స్టాల్‌ను సందర్శించిన ప్రముఖులు

బాపట్ల: ఆగష్టు 15 ( ప్రజా వీక్షణం )

జిల్లా కేంద్రమైన బాపట్లలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని కలెక్టరేట్ పోలీస్ పెరేడ్ మైదానంలో ఏర్పాటు చేసిన ఆయుష్ స్టాల్‌ను రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్,జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్,జిల్లా ఎస్పీ ఉమామహేశ్వర్,బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు సందర్శించారు.ఈ సందర్భంగా ఉప్పుటూరు ప్రభుత్వ హోమియో వైద్యాధికారి, జిల్లా నోడల్ అధికారి డాక్టర్ దాసరి చంద్రశేఖర్ అందిస్తున్న వైద్య సేవల గురించి కలెక్టర్,మంత్రికి వివరించారు.ఉప్పుటూరు ఆసుపత్రిలో హోమియో సేవలు ప్రజలకు ఎంతో చేరువయ్యాయని,రోగుల తాకిడి గణనీయంగా పెరిగిందని, యోగా నోడల్ అధికారిగా కూడా ఆయన విశేష ప్రతిభ కనబరుస్తున్నారని తెలిపారు.ఈ వివరాలు తెలుసుకున్న మంత్రి గొట్టిపాటి రవికుమార్ డాక్టర్ చంద్రశేఖర్‌ను కరచాలనం చేసి ప్రత్యేకంగా అభినందించారు. ఆసుపత్రికి వచ్చే రోగుల్లో ఎక్కువగా ఏయే సమస్యలతో బాధపడుతున్నారని మంత్రి ఆరా తీయగా.....కీళ్ల నొప్పులు, వివిధ రకాల చర్మ వ్యాధులతో బాధపడే బాధితులే అధికంగా వస్తున్నారని డాక్టర్ చంద్రశేఖర్ వివరించారు.ఈ కార్యక్రమంలో ఆయుష్ వైద్యాధికారులు, సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.




# అంకితభావానికి గుర్తింపుగా ఉత్తమ ఉద్యోగి పురస్కారం

## అవార్డుగ్రహీత శ్రీనివాస రెడ్డికి వెల్లువెత్తిన అభినందనలు

తాడేపల్లిగూడెం ప్రతినిధి ఆగస్టు 15 (ప్రజా వీక్షణం)

నిడదవోలు మండలం సమిశ్రగూడెం గ్రామ పంచాయతీ అభివృద్ధి అధికారిగా విధులు నిర్వహిస్తున్న కుంచాల శ్రీనివాసరెడ్డి ఉత్తమ ఉద్యోగి పురస్కారం--2026 శనివారం అందుకున్నారు. రాజమహేంద్రవరం ఆర్ట్స్ కళాశాలలో నిర్వహించిన 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్, తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ చేకూరి కీర్తి చేతుల మీదుగా ఆయన ఈ పురస్కారాన్ని స్వీకరించారు. ఉద్యోగ బాధ్యతలను అంకితభావంతో, సమర్ధవంతంగా నిర్వహిస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటున్న శ్రీనివాసరెడ్డి సేవలను గుర్తించి ఉత్తమ ఉద్యోగి పురస్కారాన్ని అందజేశారు. ఉత్తమ ఉద్యోగి అవార్డు అందుకున్న శ్రీనివాసరెడ్డిని నిడదవోలు మండల పరిషత్ అభివృద్ధి అధికారి శర్మ, ఏఓ జగన్నాధం, పలువురు గ్రామ కార్యదర్సులు, ఉద్యోగులు ప్రత్యేకంగా అభినందించారు.



# ఉత్తమ సేవలకు ప్రతిభ పురస్కారం..

దేవరకద్ర ఆగస్టు 15 ప్రజా విక్షణం

దేవరకద్ర మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో శ్రీనివాసరావు ప్రజలకు విశిష్ట సేవలు అందించినందుకు దాన్ని గుర్తించి శనివారము 80వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా జిల్లా పేరేడ్ గ్రౌండ్లో తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, జిల్లా కలెక్టర్ కుష్బూ గుప్తా, స్థానిక ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి, చేతుల మీద ప్రశంస పత్రం అందుకున్నారు. మున్సిపల్ వైస్ చైర్మన్ యుగంధర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# ప్రజాసేవలో ప్రతిభకు పురస్కారం.....

## తాడేపల్లిగూడెం మున్సిపల్ అధికారులకు ఉత్తమ ప్రతిభా అవార్డులు

తాడేపల్లిగూడెం ప్రతినిధి ఆగస్టు 15 (ప్రజా వీక్షణం)

80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా తాడేపల్లిగూడెం పురపాలక సంఘానికి చెందిన నలుగురు అధికారులకు ఉత్తమ ప్రతిభ అవార్డులు లభించాయి. పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టరేట్‌లో శనివారం నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో జల వనరుల శాఖా మంత్రి నిమ్మల రామానాయుడు చేతుల మీదుగా అవార్డులు, ప్రశంసా పత్రాలను అందుకున్నారు. అవార్డు పొందిన వారిలో మున్సిపల్ ప్రత్యేక శ్రేణి కమిషనర్ ఎం.ఏసుబాబు, రెవెన్యూ అధికారి పి.ప్రసాదరావు, పట్టణ ప్రణాళిక అధికారి వీరమళ్ల జగదీశ్వరరావు, జూనియర్ సహాయకురాలు ఎస్.అనిత ఉన్నారు. తాడేపల్లిగూడెం పురపాలక సంఘంలో సంక్షేమ పథకాల అమలు, పారిశుద్ధ్య నిర్వహణ, తాగునీటి సరఫరా, రహదారుల అభివృద్ధి, పట్టణ ప్రణాళిక, రెవెన్యూ సేవలు తదితర విభాగాల్లో విశేష కృషి చేసినందుకు వీరికి ఈ అవార్డులు దక్కాయి. ఈ సందర్భంగా ఆవార్డుగ్రహీత కమిషనర్ ఏసుబాబుమాట్లాడుతూ ఈ అవార్డులు వ్యక్తిగతంగా దక్కిన గుర్తింపు మాత్రమే కాకుండా మున్సిపల్ సిబ్బంది సమిష్టి కృషికి లభించిన గౌరవమని అన్నారు. ప్రజలకు మరింత మెరుగైన, పారదర్శకమైన సేవలు అందించేందుకు సిబ్బంది మరింత అంకితభావంతో పనిచేస్తారని వివరించారు.



# ఏపీ నిట్ లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవం

తాడేపల్లిగూడెం ప్రతినిధి ఆగస్టు 15 (ప్రజా వీక్షణం)

స్వాతంత్ర్య సమరయోధుల స్ఫూర్తితో ప్రతి ఒక్కరు జాతీయ భావాన్ని పెంపొందించుకోవాలని ఏపీ నిట్ డీన్ రీసెర్చ్ అండ్ కన్సల్టెన్సీ డాక్టర్ జి.రవికిరణ్ శాస్త్రి సూచించారు. ఏపీ నిట్ ఇంచార్జ్ డైరెక్టర్ డాక్టర్ ఎన్.వి.రమణారావు ఆధ్వర్యంలో ప్రాంగణంలోని పరిపాలనా భవనం వద్ద 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిధి డాక్టర్ రవికిరణ్ శాస్త్రి మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం తెల్లదొరలను ఎదిరించి ప్రాణత్యాగం చేసిన మహనీయుల స్ఫూర్తితో యువత నవభారత నిర్మాణంలో భాగస్వాములు కావాలని సూచించారు. దేశ ప్రగతి రథసారధులు విద్యార్థులేనని, వినూత్న ఆలోచనలు చేస్తూ కొత్త కొత్త ప్రాజెక్టులు, పరిశోధనలు చేపట్టాలని చెప్పారు. ఈ విద్యాలయం ఓ అవకాశాల గని అని, అందులోని విజ్ఞానాన్ని తవ్వి తీసుకున్న వారి జీవితం బంగారుమయం అవుతుందని తెలియజేశారు. స్వాతంత్ర్య సాధన కోసం ప్రాణాలర్పించిన మహనీయుల ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని వివరించారు. డీన్ స్టూడెంట్స్ వెల్ఫేర్ డాక్టర్ హిమబిందు మాట్లాడుతూ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు డీన్ రవి కిరణ్ శాస్త్రి, రిజిస్ట్రార్ డాక్టర్ పి.దినేష్ శంకర్ రెడ్డి, డీన్ స్టూడెంట్స్ వెల్ఫేర్ డాక్టర్ హిమబిందు, అసోసియేట్ డీన్ డాక్టర్ శీనివాసన్ బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన యోగాసనాలు, నృత్యాలు చూపరులను ఎంతగానో అలరించాయి. ముందుగా రవి కిరణ్ శాస్త్రి జాతీయ జెండాను అవిష్కరించి సిబ్బంది నుంచి గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అసోసియేట్ డీన్ డాక్టర్ రాజేశ్వర రెడ్డి, ఆచార్యులు డాక్టర్ పెద్దపాటి శంకర్, డాక్టర్ తేజావతు రమేష్, డాక్టర్ నగేష్ బట్టు, డాక్టర్ కూర్మయ్య, డాక్టర్ నరసింహారావు, డాక్టర్ భరణీ దరన్, డాక్టర్ కృష్ణ చైతన్య, డాక్టర్ సౌమ్య తదితరులు పాల్గొన్నారు.



# 18 న ప్రజావాణి..

దేవరకద్ర ఆగస్టు 15 ప్రజా విక్షణం

దేవరకద్ర మండల కేంద్రంలో స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఈనెల 18న ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీవో శ్రీనివాసరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ప్రజావాణి కార్యక్రమానికి వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు పంచాయతీ కార్యదర్శులు తప్పక హాజరు కావాలని ఆయన కోరారు. లేనిపక్షంలో చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

# రాచపట్నంలో ఘనంగా 80వ స్వాతంత్ర్య వేడుకలు..

## జెండా ఎగురవేసిన పంచాయతీ కార్యదర్శి శ్రీవిద్య

కైకలూరు, ఆగస్టు 15:(ప్రజా వీక్షణం)

ఏలూరు జిల్లా, కైకలూరు నియోజకవర్గం, కైకలూరు మండలం పరిధిలోని రాచపట్నం గ్రామపంచాయతీ కార్యాలయంలో భారతదేశ 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శుక్రవారం అత్యంత ఘనంగా నిర్వహించారు.?గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రీవిద్య జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, జాతీయ పతాకానికి ఘనంగా వందన సమర్పణ చేశారు.?ఈ వేడుకలకు కార్యదర్శి శ్రీవిద్య ప్రత్యేక ఆహ్వానం మేరకు.. నర్సయిపాలెం పీఏసీఎస్ అధ్యక్షులు బోడావుల ఎలీషా, టీడీపీ నాయకులు మరియు రాష్ట్ర దళిత నాయకులు జక్కుల విజయ్ కుమార్, టీడీపీ నాయకులు మాడెం కృష్ణారావు, బూసి రవి, భట్రాజు రాజేష్, మానికొండ రాజారావు, గాబ్రియేలు తదితర కూటమి నాయకులు పెద్ద సంఖ్యలో విచ్చేశారు.?ఈ సందర్భంగా నాయకులు, గ్రామ సచివాలయ సిబ్బంది మరియు స్థానికులు జాతీయ జెండాకు వందనం సమర్పించి స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# బాపట్ల జిల్లా కోర్టులో ఘనంగా 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

బాపట్ల : ఆగష్టు 15 ( ప్రజా వీక్షణం )

బాపట్ల జిల్లా కోర్టుల సముదాయంలో భారతదేశ 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకల్లో భాగంగా జడ్జీలు జాతీయ జెండాను ఆవిష్కరించి, పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం స్వాతంత్ర సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ, భావితరాలకు పర్యావరణ పరిరక్షణ అవసరాన్ని చాటిచెప్పేలా కోర్టు ఆవరణలో వంద మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) శ్రీ కె. మధు స్వామి,అదనపు సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) ఎం. పవన్ కుమార్,ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) ఎం.కళ్యాణి, అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) జి. రేణుకలత,బాపట్ల జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు విన్నకోట సత్యప్రసాద్, ఏజీపీ నల్లమోతు సుబ్బారావు,అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీనివాస రావు, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ రవీంద్ర బాబు తదితరులు పాల్గొని మొక్కలు నాటారు. కోర్టు సిబ్బంది,బార్ అసోసియేషన్ సభ్యులు ఈ వేడుకల్లో ఉత్సాహంగా పాలుపంచుకున్నారు.



# విధి నిర్వహణలో ప్రతిభ.. దేవరకద్ర జిపిఓ రాజు కు ప్రశంస పత్రం..

దేవరకద్ర ఆగస్టు 15 ప్రజా వీక్షణం

విధి నిర్వహణలో అత్యంత ప్రతిభ కనబరిచి ప్రజలకు అందుబాటులో ఉండి అంకితభావంతో నిరంతరంగా సేవలు అందించినందుకు దేవరకద్ర జిపిఓ రాజు విశిష్ట సేవలకు గుర్తింపు గాను శనివారము 80వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా జిల్లా కేంద్రంలోని పెరేడ్ గ్రౌండ్లో తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, జిల్లా కలెక్టర్ కుష్బూ గుప్తా, చేత ప్రశంస పత్రం అందుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి, జిల్లా అధికారులు పాల్గొన్నారు. ప్రశంస పత్రం అందుకున్న జిపిఓ రాజుకు అధికారులు అతని స్నేహితులు కృతజ్ఞతలు తెలిపారు.



## ఉత్తమ సేవలకు ప్రతిభ పురస్కారం..

**దేవరకద్ర ఆగస్టు 15 ప్రజా విక్షణం**

నియోజకవర్గ పరిధిలోని భూత్పూర్ పోలీస్ సర్కిల్ కార్యాలయంలో విధి నిర్వహణలో ప్రజలకు విశిష్ట సేవలు అందించినందుకు సిఐ రామకృష్ణకు, దాన్ని గుర్తించి శనివారము 80వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా జిల్లా పేరేడ్ గ్రౌండ్లో తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, జిల్లా కలెక్టర్ కుష్బూ గుప్తా, స్థానిక ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి, జిల్లా ఎస్పీ జానకి,చేతుల మీద ప్రశంస పత్రం అందుకున్నారు.తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ కో-ఆర్డినేటర్ బండి విజయ్ ఆదేశాల మేరకు కుక్కునూరులో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు!

**కుక్కునూరు ఆగస్ట్ 15 (ప్రజా వీక్షణం)**

ఏలూరు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజనాల రామ్మోహన్ రావు మరియు పోలవరం నియోజకవర్గ కోఆర్డినేటర్ బండి విజయభాస్కర్ ఆదేశాల మేరకు , కుక్కునూరు మండలంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా నిర్వహించడం జరిగింది.కుక్కునూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గజ్జి రాజు అధ్యక్షతన స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఈ వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ నియోజకవర్గ ఇన్చార్జి మేడవరపు రమాదేవి ముఖ్య అతిథిగా విచ్చేసి, జాతీయ జెండాను ఆవిష్కరించి త్రివర్ణ పతాకానికి ఘనంగా వందనం సమర్పించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ... దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన మహనీయుల ఆశయాలను గుర్తుచేసుకున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రస్తుతం ప్రతిపక్ష పాత్ర పోషిస్తున్నప్పటికీ, ప్రజలకు ఏ కష్టం వచ్చినా ముందుండి ప్రశ్నిస్తామని, ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ ప్రజల పక్షాన నిరంతరం పోరాడుతామని స్పష్టం చేశారు. పేద ప్రజల హక్కుల సాధన కోసం కాంగ్రెస్ శ్రేణులు సైనికులా పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ వేడుకలకు జిల్లా కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ వడ్డే రఘుబాబు , జిల్లా ఎస్టీ సెల్ ఉపాధ్యక్షులు మడకం వీరయ్య ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అలాగే మండల కమిటీ ఎస్టీ సెల్ అధ్యక్షులు వర్షా నాగేశ్వరరావు, ప్రముఖ నాయకులు గజ్జి కన్నయ్య, గజ్జి రాముడు, ఎరకం బోడయ్య తదితరులతో పాటు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొని ఈ వేడుకలను విజయవంతం చేశారు.



## విన్నకోట చాందిని శ్రీ కు అరుదైన గౌరవం

### బే ఆఫ్ బాపట్ల వెబ్సైట్ రూపకర్తకు ఉత్తమ సేవా పురస్కారం

**బాపట్ల : ఆగష్టు 15 ( ప్రజా వీక్షణం )**

బే ఆఫ్ బాపట్ల వెబ్సైట్ రూపకర్త విన్నకోట చాందిని శ్రీ కు ఉత్తమ సేవా పురస్కారం లభించింది. ఆంధ్రప్రదేశ్ విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, బాపట్ల జిల్లా కలెక్టర్,జిల్లా మేజిస్ట్రేట్ డాక్టర్ వి.వినోద్ కుమార్,జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్,బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు చేతుల మీదుగా ఆమె ఉత్తమ సేవా పురస్కార పత్రాన్ని అందుకున్నారు.ఈ సందర్భంగా విన్నకోట చాందిని శ్రీ ను పలువురు ప్రముఖులు, అధికారులు అభినందించారు. విన్నకోట చాందిని శ్రీ మాట్లాడుతూ, గౌరవ జిల్లా కలెక్టర్, జిల్లా మేజిస్ట్రేట్ డాక్టర్ వినోద్ కుమార్, గ్రామ వార్డు సచివాలయాల కోఆర్డినేటర్ యశ్వంత్ తదితరుల సహాయ సహకారాలతో బే ఆఫ్ బాపట్ల వెబ్సైట్ను రూపొందించినట్లు తెలిపారు. ఈ వెబ్సైట్ ప్రపంచవ్యాప్తంగా ప్రజలకు అందుబాటులోకి వచ్చిందని, ప్రతి ఒక్కరూ వెబ్సైట్ను ఉపయోగించుకుని సూర్యలంక మరియు బాపట్ల జిల్లాకు సంబంధించిన పర్యాటక రంగం కు సంబంధించిన సమగ్ర సమాచారాన్ని తెలుసుకోవచ్చని పేర్కొన్నారు.తనకు ఈ అవకాశం కల్పించి, వెబ్సైట్కు మంచి గుర్తింపు రావడానికి సహకరించిన ప్రభుత్వ అధికారులు, సిబ్బందికి,ముఖ్యంగా ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు ఆమె హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.



# దండగర్ర మమతా పాఠశాలలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవం

## ఆకట్టుకున్న చిన్నారుల జాతీయ నాయకుల వేషధారణలు

**తాడేపల్లిగూడెం ప్రతినిధి ఆగస్టు 15 (ప్రజా వీక్షణం)**

తాడేపల్లిగూడెం మండలం దండగర్ర లోని మమత ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శనివారం స్వాతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పలువురు చిన్నారులు నిర్వహించిన జాతీయ నాయకుల వేషధారణలు చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నా యి. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన విశ్రాంత నేవీ అధికారి తొత్తడి శ్రీనివాస్ జెండా ఆవిష్కరణ చేసి, మాట్లాడుతూ స్వాతంత్ర్యం ఎందరో మహనీయుల ప్రాణత్యాగాల ఫలితమని, వారి త్యాగాలను నేటి తరం విద్యార్థులు ఎప్పటికీ మరచిపో కూడదని చెప్పారు. విద్యార్థులు చిన్నప్పటి నుంచే దేశభక్తి, క్రమశిక్షణ, సేవాభావం అలవర్చుకుని విద్యలోనూ, జీవితంలోనూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాం క్షించారు. దేశ భవిష్యత్తు విద్యార్థుల చేతుల్లోనే ఉందని, సమాజానికి ఉపయోగపడే మంచి పౌరులుగా ఎదగాలని సూచించారు. స్వాతంత్ర్య సమరయోధులు, జాతీయ నాయకుల వేషధారణలో విద్యార్థులు ప్రదర్శించిన కార్యక్రమాలు ఎంతో ఆకట్టుకున్నాయని, వారి ద్వారా మహనీయుల చరిత్రను గుర్తుచేసుకో వటం ఆనందదాయకమని కొనియాడారు. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడ తాయని వివరించారు. స్కూల్ కరస్పాండెంట్ సబ్బితి బ్రహ్మయ్య, ప్రిన్సిపాల్ చిన్ని మాట్లాడుతూ విద్యార్థులు కేవలం మార్కులకే పరిమితం కాకుండా జ్ఞానం, నైతిక విలువలు, సృజనాత్మ కత, సామాజిక బాధ్యతతో కూడిన మంచి పౌరులుగా ఎదగాలన్నదే తమ పాఠశాల లక్ష్యమని చెప్పారు. విద్యార్థుల తల్లిదండ్రుల సహకారం, ఉపాధ్యాయుల అంకితభా వం, విద్యార్థుల కృషితో పాఠశాలను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్తామని వివరించారు. అనంతరం గతేడాది పదో తరగతి పబ్లిక్ పరీక్షా ఫలితాల్లో 580 మార్కులు సాధించి పాఠశాలలో మొదటి స్థానంలో నిలిచిన తరుణ



శ్రీ కి రూ 20 వేల నగదు బహుమతిని, నూటికి నూరు శాతం మార్కులు సాధించేలా విద్యార్థులను తీర్చిదిద్దిన గణితం ఉపాధ్యాయుడు రత్నం, తెలుగు ఉపాధ్యాయులు చిన్నిలకు ఒక్కొక్కరికి రూ 10 వేలు చొప్పున నగదు బహుమతిని అందజేశారు. పాఠశాల ఆవరణలో 2025-26 పదో తరగతి విద్యార్థులు ఏర్పాటు చేయించిన సరస్వతి విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా
సబ్బితి బ్రహ్మయ్య, చిన్ని మాట్లాడుతూ పదో తరగతి విద్యార్థులు పాఠశాల ఆవరణలో సరస్వతి దేవి విగ్రహాన్ని ఎర్పాటుచేయించటం అభినందనీయ మని కొనియాడారు. విద్యకు ప్రతీకగా నిలిచే సరస్వతి దేవిని ఆరాధిస్తూ, జ్ఞానాన్ని సమాజ అభివృద్ధికి వినియో గించాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను మైమరిపించాయి.

# జంగారెడ్డిగూడెంలో ఘనంగా వినియోగదారుల అవగాహన సదస్సు!...

## మోసాల నివారణకు విద్యే ఆయుధమన్న చైర్మన్ డా. విజయకృష్ణ !






### ప్రతి ఇంటికీ వినియోగదారుల చట్టాలపై అవగాహన కల్పిస్తాం:...అభ్యుదయ కన్స్యూమర్స్ ఫెడరేషన్ మండల కన్వీనర్ రవీంద్ర కుమార్

**జంగారెడ్డిగూడెం, ఆగస్టు 15:(ప్రజా వీక్షణం)**

అభ్యుదయ కన్స్యూమర్స్ ఫెడరేషన్ జంగారెడ్డిగూడెం మండల శాఖ ఆధ్వర్యంలో స్థానిక లక్ష్మీ గణపతి టౌన్షిప్లో వినియోగదారుల అవగాహన సదస్సును ఘనంగా నిర్వహించారు. మండల శాఖ కన్వీనర్ సొలసా రవీంద్ర కుమార్ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ చైర్మన్ డాక్టర్ వంటిపల్లి విజయకృష్ణ ముఖ్య అతిథిగా విచ్చేయగా, స్థానిక ప్రజలు మరియు వినియోగదారులు ఉత్సాహంగా పాల్గొన్నారు.సమాజంలో వినియోగదారులను మోసాల నుండి రక్షించడంలో వినియోగ విద్య అత్యంత శక్తివంతమైన సాధనమని ముఖ్య అతిథి డాక్టర్ విజయకృష్ణ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆయన వినియోగదారుల రక్షణ చట్టాలు, ప్రజలకు ఉండవలసిన ప్రాథమిక హక్కులు మరియు వినియోగదారుల కమిషన్ల పనితీరు గురించి అందరికీ సులభంగా అర్థమయ్యేలా వివరించి, ప్రతి ఒక్కరూ వినియోగ విద్యను నేర్చుకోవా లని పిలుపునిచ్చారు .అనంతరం మండల కన్వీనర్ రవీంద్ర కుమార్ మాట్లాడు తూ.. భవిష్యత్తులో మండలంలోని ప్రతీ ఇంటికి, ప్రతి వినియోగదారుడికి వినియోగదారుల రక్షణ చట్టంపై సంపూర్ణ అవగాహన కల్పించేలా ప్రత్యేక కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఇతర ప్రజా ప్రతినిధులు కూడా ప్రసంగిస్తూ.. నేటి కాలంలో వినియోగదారులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యల గురించి చర్చించి, ఆ సమస్యలను చట్టపరంగా ఎలా పరిష్కరించుకోవాలో తగిన మార్గాలను సూచించారు.

# స్వాతంత్రోద్యమ స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ దేశభక్తిని పెంపొందించుకోవాలి





## ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్

**తాడేపల్లిగూడెం ప్రతినిధి ఆగస్టు 15 (ప్రజా వీక్షణం)**

స్వాతంత్రోద్యమ స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ దేశభక్తిని పెంపొందించు కోవాలని ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించు కుని నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో నిర్వహించిన జెండా వందనం కార్యక్రమాల్లో ఆయన పాల్గొని జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడు తూ దేశానికి స్వాతంత్ర్యం తీసుకురా వడానికి ఎంతోమంది ప్రాణత్యాగాలు చేశారని, వారి త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకో వాలన్నారు.. ఝాన్సీ లక్ష్మీబాయి, ఛత్రపతి శివాజీ, సుభాష్ చంద్రబోస్, అల్లూరి సీతారామరాజు వంటి మహనీయుల చరిత్రను నేటి తరం తెలుసుకోవాలని చెప్పారు. మార్కులు, ర్యాంకులతో పాటు దేశం గురించి ఆలోచించే విధంగా యువతలో దేశభక్తి, జాతీయ భావాలను పెంపొందించాలన్నారు. ప్రతి ఒక్కరూ భారతీయులమనే భావనతో ఉండాలని, కులమతాలకు అతీతంగా దేశ ఐక్యతకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు.ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో భారత్ బలమైన దేశంగా ఎదుగుతోం దని,2047 స్వాతంత్ర శతాబ్ది ఉత్సవాల నాటికి భారత్ స్వర్ణయుగంలోకి వెళ్లేలా ప్రతి ఒక్కరూ తమ బాధ్యతను నిర్వర్తించాలని కోరారు. తాడేపల్లిగూడెం పట్టణ అభివృద్ధిలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది కీలక పాత్ర పోషిస్తున్నారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. బాగా పనిచేసే సిబ్బందిని గుర్తించి అవార్డులతో సత్కరించాలని, విధుల్లో నిర్లక్ష్యం వహించే వారిపై చర్యలు తీసుకోవాన్నారు. పనితీరును బట్టి ప్రోత్సాహకాలు, చర్యలు ఉంటే సిబ్బందిలో మరింత ఉత్సాహం పెరుగుతుందని తెలిపారు. ఉత్తమ ప్రతిభ కనబరిచే మున్సిపల్ సిబ్బందికి తన తరపున రూ.10 వేల నగదు బహుమతి అందిస్తానని ప్రకటించారు. నగదు బహుమతి కంటే వారి కృషికి లభించే గుర్తింపే ముఖ్యమని, మరింత అంకితభావంతో పనిచేసి తాడేపల్లిగూడెం పట్టణ అభివృద్ధికి కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సునీల్ కుమార్, మున్సిపల్ కమిషనర్ ఏసుబాబుతో పాటు పలువురు ప్రభుత్వ అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

ప్రజావీక్షణం
దినపత్రిక

# నందిగామ మెయిన్ పోస్టాఫీసుకు నూతన భవనం మంజూరు చేయాలి

**- ఎంపీ కేశినేని చిన్ని దృష్టికి సమస్యను తీసుకెళ్లిన ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య**

**- - ప్రజా అవసరాలే లక్ష్యంగా కూటమి నేతల కృషి**

- నందిగామ, ఆగస్టు 14 (ప్రజా వీక్షణం):

ఎన్టీఆర్ జిల్లా నందిగామ పట్టణంలో మెయిన్ పోస్టాఫీసుకు నూతన భవనం నిర్మాణం చేపట్టి ప్రజలకు మెరుగైన సేవలు అందుబాటులోకి తీసుకురావాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే శ్రీమతి తంగిరాల సౌమ్య కోరారు. ఈ మేరకు శుక్రవారం విజయవాడ ఆటోనగర్‌లోని ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాల యంలో ప్రజాసంఘాల ప్రతినిధులు, కూటమి నేతలతో కలిసి విజయవాడ పార్లమెంట్ సభ్యులు శ్రీ కేశినేని శివనాథ్ (చిన్ని)కి ఆమె వినతి పత్రం అందజేశారు. నందిగామ పట్టణంతో పాటు నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల ప్రజలు మెయిన్ పోస్టాఫీసుకు నిత్యం రాకపోకలు సాగిస్తుంటారని, ప్రస్తుతం ఉన్న భవనం ప్రజల అవసరాలకు అనుగుణంగా లేకపోవడంతో అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఎమ్మెల్యే సౌమ్య ఎంపీ దృష్టికి తీసుకెళ్లారు. ప్రజలకు సౌకర్యవంతమైన వాతావరణంలో పోస్టల్ సేవలు అందించేందుకు అన్ని మౌలిక వసతులతో కూడిన నూతన భవనం అత్యవసరమని వివరించారు. నందిగామకు సుదూర ప్రాంతాల నుంచి వచ్చే ప్రజలకు మెయిన్ పోస్టాఫీసు కీలకమైన సేవా కేంద్రంగా ఉందని, నూతన భవనం మంజూరు చేసి నిర్మాణం పూర్తి చేస్తే ప్రజలకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని



ఆమె పేర్కొన్నారు. ప్రజా అవసరాలకు ప్రాధాన్యతనిస్తూ ఈ సమస్యకు పరిష్కారం చూపాలని ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని)ని కోరారు. ప్రజా సమస్యలను గుర్తించి సంబంధిత కేంద్ర రాష్ట్ర శాఖల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయడమే కూటమి ప్రజాప్రతినిధుల ప్రధాన లక్ష్యమని ఈ సందర్భంగా నాయకులు పేర్కొన్నారు. నందిగామ అభివృద్ధిలో అవసరమైన మౌలిక వసతులను కల్పించేందుకు సమన్వయంతో ముందుకు సాగుతామని తెలిపారు.

## ఏపీయూడబ్ల్యూజే ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నెల 17న మోటార్ సైకిల్ ర్యాలీ

తాడేపల్లిగూడెం ప్రతినిధి ఆగస్టు 15 (ప్రజా వీక్షణం)

ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఏపీయూడబ్ల్యూజే) 70వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నెల 17న తాడేపల్లిగూడెం ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో పట్టణంలో జర్నలిస్టుల మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించనున్నామని యూనియన్ జిల్లా కార్యదర్శి గజపతి వర ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఐ.జె.యూ సెక్రటరీ జనరల్ దూసనపూడి సోమసుందర్ హాజరవుతారని చెప్పారు. స్థానిక ఆర్టీసీ బస్టాండ్ వద్ద శనివారం ఆయన మీడియా తో మాట్లాడుతూ పత్రికా స్వేచ్ఛపై అవగాహన, విలేకరుల సమస్యల పరిష్కారం ప్రధానాంశాలుగా ఈ ర్యాలీ నిర్వహిస్తున్నామని తెలిపారు. స్థానిక ఎస్వీఆర్ సర్కిల్ నుంచి మోటార్ సైకిల్ ర్యాలీగా బయలుదేరి ఆర్డీఓ కార్యాలయానికి చేరుకుని, ఆర్డీఓకు వినతిపత్రం అందజేస్తామని తెలిపారు. అనంతరం అక్కడి నుంచి పెంటపాడు తహసీల్దార్ కార్యాలయానికి వెళ్లి తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తామని తెలిపారు. 70వ వార్షికోత్సవం సందర్భంగా రాష్ట్ర యూనియన్ నిర్ణయం మేరకు సంవత్సరం పొడవునా 12నెలల పాటు సదస్సులు, సెమినార్లు,జర్నలిస్టుల కోసం మెడికల్ క్యాంపులు, సేవా కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. పట్టణంలోని అన్ని వర్గాల ప్రజలు ర్యాలీలో పాల్గొని పత్రికా స్వేచ్ఛకు మద్దతు ఇవ్వాలని కోరారు. 70 ఏళ్లుగా యూనియన్ ప్రధానంగా మూడు అంశాలపై పోరాడుతోందని పత్రికా స్వేచ్ఛను కాపాడటం, పాత్రికేయుల హక్కులను పరిరక్షించడం, పాత్రికేయుల సంక్షేమం కోసం కృషి చేయడం యూనియన్ లక్ష్యాలని వివరించారు. అక్రిడిటేషన్, హెల్త్ స్కీములు, జర్నలిస్టుల సంక్షేమం తదితర అంశాల్లో యూనియన్ ఎన్నో పోరాటాలు చేసి విజయాలు సాధించిందని వివరించారు. ఈ సమావేశంలో ప్రెస్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.



# 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా సిపిఎం పార్టీ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరణ

**--- ముంజం ఆనంద్ కుమార్..**

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఆగస్టు 15 (ప్రజా వీక్షణం న్యూస్)

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్‌లోని సిపిఎం పార్టీ కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ జెండాను ఆవిష్కరించి సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ముంజం ఆనంద్ కుమార్ మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 80 సంవత్సరాలు పూర్తయినప్పటికీ దేశంలోని ప్రతి పౌరుడికి నాణ్యమైన విద్య, వైద్యం అందని దుస్థితి కొనసాగుతుండటం బాధాకరమన్నారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజావ్యతిరేక విధానాలను ఎండగట్టాలి ఇప్పటికీ అనేక మంది పిల్లలు చదువుకు దూరంగా ఉన్నారని, పేద ప్రజలు సరైన వైద్య సదుపాయాలు అందక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు.దేశంలో భారీ భవనాలు, పార్లమెంట్ భవనాలు నిర్మించడానికి వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేదల పిల్లలకు నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వ పాఠశాలలను నిర్మించి, వాటిలో మౌలిక వసతులు కల్పించడంలో మాత్రం నిర్లక్ష్యం చేస్తున్నాయని విమర్శించారు. ప్రజల ప్రాణాలను కాపాడే ప్రభుత్వ ఆసుపత్రులను బలోపేతం చేయడం, గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సదుపాయాలు కల్పించడం ప్రభుత్వాల ప్రథమ కర్తవ్యంగా ఉండాలని డిమాండ్ చేశారు."భారతదేశము నా మాతృభూమి. భారతీయులందరూ నా సహోదరులు. నేను నా దేశమును ప్రేమించుచున్నాను. సుసంపన్నమైన, బహువిధమైన నా దేశ వారసత్వ సంపద నాకు గర్వకారణం."1947 ఆగస్టు 15న బ్రిటిష్ వలసవాద, సామ్రాజ్యవాద పాలనకు చరమగీతం పాడి భారతదేశం రాజకీయ స్వాతంత్ర్యం సాధించిందని, ఆ స్వాతంత్ర్యం కోసం వేలాది మంది స్వాతంత్ర్య సమరయోధులు తమ ప్రాణాలను త్యాగం చేశారని ఆనంద్ కుమార్ గుర్తు చేశారు.అయితే రాజకీయ స్వాతంత్ర్యం సాధించిన ప్పటికీ ఆర్థిక, సామాజిక పీడన పూర్తిగా అంతం కాలేదని అన్నారు. స్వదేశీ, విదేశీ పెట్టుబడిదారీ శక్తుల ప్రయోజనాలకు అనుగుణంగా దేశ ఆర్థిక విధానాలను రూపొందిస్తూ కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికులు, పేదలు, మధ్యతరగతి ప్రజలపై భారాలు మోపుతున్నారని విమర్శించారు .దేశ సంపదను కొద్దిమంది కార్పొరేట్ శక్తుల చేతుల్లో కేంద్రీకరించే విధానాలను కేంద్ర ప్రభుత్వం విడనాడాలని, ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడాలని, కార్మిక హక్కులను పరిరక్షించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా ప్రజల సమస్యలపై దృష్టి సారించి విద్య, వైద్యం, ఉపాధి, సంక్షేమ రంగాలను బలోపేతం చేయాలని కోరారు.నాటి బ్రిటిష్ పాలకులకు వ్యతిరేకంగా స్వాతంత్ర్య సమర యోధులు సాగించిన పోరాట స్ఫూర్తితోనే నేటి దోపిడీ, అసమానతలకు వ్యతిరేకంగా ప్రజా ఉద్యమాలను బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. మనకు దక్కిన రాజకీయ స్వాతంత్ర్యంతో పాటు రాజ్యాంగ విలువలను కాపాడుకుందామని,



మనకు ఇంకా పూర్తిగా దక్కని ఆర్థిక, సామాజిక సమానత్వం కోసం పోరాటాన్ని కొనసాగిద్దామని ఆయన పిలుపునిచ్చారు.దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరుల ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే వారికి నిజమైన నివాళి అని, ప్రతి పౌరుడికి విద్య, వైద్యం, ఉపాధి, గౌరవప్రదమైన జీవనం, సామాజిక న్యాయం అందే భారతదేశ నిర్మాణం కోసం ప్రజలంతా ఐక్యంగా పోరాడాలని ముంజం ఆనంద్ కుమార్ కోరారు.

## బారెగూడలో ఉచిత నేత్ర వైద్య శిబిరం....

సిర్పూర్ కాగజనగర్ ప్రతినిధి: ఆగస్టు 15 (ప్రజా వీక్షణం న్యూస్ )

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజనగర్ మండలం బారెగూడ: గ్రామ ప్రజల ఆరోగ్య పరిరక్షణలో భాగంగా సర్పంచ్ కోట వేణుగోపాల్ ఆధ్వర్యంలో శనివారం బారెగూడలో ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరాన్ని సర్పంచ్ వేణుగోపాల్ ప్రారంభించి, ప్రజలకు అందుతున్న వైద్య సేవలను పరిశీలించారు. ఇకేర్ విజన్ సెంటర్ కాగజ్‌నగర్, లయన్స్ క్లబ్ కాగజ్‌నగర్ కొత్తపేట వారి సహకారంతో నిర్వహించిన ఈ శిబిరంలో గ్రామ ప్రజలకు ఉచితంగా కంటి పరీక్షలు, అవసరమైన వారికి కంటి చుక్కల మందులు అందించారు. శుక్లాలు ఉన్న వారికి ఉచిత కంటి ఆపరేషన్లు చేయించేందుకు ఏర్పాట్లు చేశారు. అలాగే అవసరమైన వారికి రూ.600కే నాణ్యమైన బ్రాండెడ్ కళ్లద్దాలు అందిస్తున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ వేణుగోపాల్ మాట్లాడుతూ గ్రామ ప్రజలు కంటి సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. శిబిరం ఏర్పాటుకు సహకరించిన విజన్ ఫౌండర్ రెడ్డి శ్రీనివాస్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నరేష్, ఉపసర్పంచ్ నేరెళ్ల వెంకటేష్, ట్రస్ట్ సభ్యులు డా. దిలీప్ కుమార్, అనిల్, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## కూటమి పాలనలో ప్రజల సంక్షేమమే ప్రధాన లక్ష్యం

**తెదేపా నియోజకవర్గ ఇంచార్జ్ వలవల మల్లిఖార్జునరావు (బాబ్జి)**

తాడేపల్లిగూడెం ప్రతినిధి ఆగస్టు 15 (ప్రజా వీక్షణం)

కూటమి ప్రభుత్వం అభివృద్ధి, ప్రజా సంక్షేమంతో పాటు మౌలిక వసతుల అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యమిస్తుందని తెదేపా నియోజకవర్గ ఇంచార్జ్, భవన, ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు చైర్మన్ వలవల మల్లికార్జునరావు (బాబ్జి) తెలిపారు. తాడేపల్లిగూడెం పట్టణంలోని 27వ వార్డులో శనివారం నిర్వహించిన కూటమి ప్రభుత్వం రెండేళ్ల నమ్మకం అభివృద్ధి సంక్షేమం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. వార్డులో ఇంటింటికి వెళ్లి ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలు, జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను తెలియజేస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వలవల మల్లిఖార్జునరావు (బాబ్జి) మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజల అవసరాలకు అనుగుణంగా పాలన సాగిస్తూ, ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా చర్యలు తీసుకుంటుందని చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో నిర్లక్ష్యానికి గురైన ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పన, రహదారుల అభివృద్ధి, పారిశుధ్యం, తాగునీరు వంటి అంశాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని తెలిపారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని వివరించారు. ఈ కార్యక్రమంలో పట్నాల రాంపండు, అమలాపురపు వెంకన్న, దాట్ల జగన్నాథరాజు, దొడ్ల బాలాజీ, పసలపూడి రాంబాబు, అడ్డాల నరసింహారావు, తెలగాని రామకృష్ణ, పిన్నింటి దుర్గారావు, ఎస్‌కే మీరా, ఎస్‌కే భాష, రావాడ ప్రసాద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఫాదర్ కొలంబో స్కూల్‌లో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు







ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఆగస్టు 15 (ప్రజా వీక్షణం న్యూస్)

ఫాదర్ కొలంబో స్కూల్‌లో 80వ స్వాతంత్ర్య దినోత్స వ వేడుకలను దేశభక్తి, ఉత్సాహభరిత వాతావర ణంలో ఘనంగా నిర్వహిం చారు. ముఖ్య అతిథిగా రేవ్..ఫాదర్ జి. ప్రకాష్ ప్రదీ ప్ హాజరై, పాఠశాల హెచ్ ఎం, కరస్పాండెంట్ రేవ్.. ఫాదర్ వై. థామస్ కిరణ్ విద్యార్థుల ప్రతినిధులతో కలిసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా ఫాదర్ థామస్ కిరణ్ మాట్లాడు తూ స్వాతంత్ర్య సమర యోధుల త్యాగాలను స్మరించుకుంటూ విద్యా ర్థులు బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలని ఆ కాంక్షించారు. ముఖ్య అతిథి ఫాదర్ ప్రకాష్ ప్రదీప్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ, ఐక్యత, సేవా భావం, దేశభక్తితో ముందు కు సాగాలని సూచించారు.అనంతరం విద్యార్థులు నిర్వహించిన స్వాగత నృత్యం, దేశభక్తి నృత్యాలు, ప్రసంగాలు, గీతాలు, స్కిట్, నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ విద్యార్థుల పేట్రియాటిక్ డ్రెస్‌అప్ కార్యక్రమాలు ఆకట్టుకు న్నాయి. "సారే జహాన్ సే అచ్చా", "వందే మాతరం" తదితర దేశభక్తి గీతాలతో విద్యార్థులు జాతీయ స్ఫూర్తిని చాటారు. ప్రతిభ కనబరిచిన విద్యా ర్థులకు బహుమతులు అంద జేశారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు,విద్యార్థులు, తల్లిదండ్రులు, పాఠశాల సిబ్బంది ఉత్సాహం గా పాల్గొన్నారు. ఉపాధ్యా యురాలు అనిత కృతజ్ఞత లు తెలుపగా, జాతీయ గీతంతో కార్యక్రమం ముగిసింది.

Printed & published owned by K.SRAVAN KUMAR. Printed Published RK PRINTING PRESS at 6-1-948 Boyawada Street Nalgonda.Pin : 508001. Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. RNI.NO.APTEL/2009/29433.(CELL ) 9866330400 prajaveekshanam@gmail.com

ప్రజావీక్షణం
దినపత్రిక
GENERAL NEWS
16 ఆదివారం ఆగస్టు 2026
www.prajaveekshanam.in


## తాడేపల్లిగూడెం పట్టణ సీఐ ఆది ప్రసాద్‌కు ఉత్తమ ఉద్యోగ పురస్కారం

**తాడేపల్లిగూడెం ప్రతినిధి ఆగస్టు 15 (ప్రజా వీక్షణం)**

విధి నిర్వహణలో అత్యంత ప్రతిభ కనబరిచి, ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తున్న తాడేపల్లిగూడెం పట్టణ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బోనం ఆది ప్రసాద్‌కు ఉత్తమ ఉద్యోగ పురస్కారం లభించింది. భీమవరంలో శనివారం నిర్వహించిన 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో రాష్ట్ర జల వనరుల శాఖా మంత్రి నిమ్మల రామానాయుడు, జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి చేతుల మీదుగా ఆది ప్రసాద్ ఉత్తమ ఉద్యోగ పురస్కారం, ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేస్తూ శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజల సమస్యల పరిష్కారంలో చూపిన ప్రతిభను గుర్తించి ఈ పురస్కారానికి ఎంపిక చేశారు. ఈ సందర్భంగా ఆది ప్రసాద్‌ను పలువురు పోలీసు అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.



## వరంగల్ కమిషనరేట్ కార్యాలయంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఆగస్టు 15 (ప్రజా వీక్షణం న్యూస్)**

80వ స్వాతంత్ర్య దినోత్స వ వేడుకలను వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యా లయంలో ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా పరిపాలన, ట్రాఫిక్ అదన పు డీసీపీ ప్రభాకర్‌రావు కమిషనర్ పరిపాలన కార్యాలయ భవన ఆవర ణలో జాతీయ జెండాను ఆవిష్కరించి, జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం అదనపు డీసీపీ ప్రభాకర్‌రావు అధికారులు, సిబ్బందికి మిఠాయిలు అందజేసి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో అదనపు డీసీపీలు, ఏసీపీలు, ఆర్ఐలు, కార్యా లయ సూపరింటెండెంట్లు, పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## జూనియర్ సివిల్ జడ్జి ధీరజ్‌కుమార్ ఆధ్వర్యం లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఆగస్టు 15 (ప్రజా వీక్షణం న్యూస్)**

డివిజన్ కేంద్రంలోని జూని యర్ సివిల్ కోర్టులో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వ హించారు. జూనియర్ సివిల్ జడ్జి ధీరజ్‌కుమార్ జాతీయ పతాకాన్ని ఆవి ష్కరించారు. అనంతరం బార్ అసోసియేషన్ హాల్ లో న్యాయవాదులకు హెల్త్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జూనియర్ సివిల్ జడ్జి ధీరజ్‌కుమార్ మాట్లాడుతూ దేశ స్వాతం త్ర్యం కోసం పోరాడిన మహనీయుల త్యాగాలను స్మరించుకోవాలని అన్నా రు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వీరదాసు వెంకటరత్నం, సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ రామ్‌రెడ్డి, ప్రధాన కార్య దర్శి తోనుకునూరి సైదు లు, సీనియర్ న్యాయవా దులు వల్లపు మహేష్, బండపల్లి వెంకన్న, ప్రవీణ్ కుమార్ రాజు, వల్లపు ఐలోని, అశోక్, గణపురం రామకృష్ణ, గోపాల్, కోర్టు సిబ్బంది, స్థానిక ఎస్ఐ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# సుజాత విద్యానికేతన్ లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు







**ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఆగస్టు 15 (ప్రజా వీక్షణం న్యూస్)**

66వ డివిజన్ హసన్ పర్తి లోని సుజాత విద్యానికేత న్ ఉన్నత పాఠశాలలో 80వ స్వాతంత్ర్య దినోత్స వ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపాల్ ఆకు తోట శాంతారాం కర్ణ ఆధ్వ ర్యంలో జరిగిన కార్యక్రమా నికి ముఖ్య అతిథిగా హసన్‌పర్తి సీఐ మహేందర్ హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సంద ర్భంగా సీఐ మహేందర్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని దేశాభివృద్ధి లో భాగస్వా ములు కావాలని, డ్రగ్స్ వంటి చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. 66వ డివిజ న్ మాజీ కార్పొరేటర్ గురు మూర్తి శివకుమార్ మాట్లా డుతూ స్వాతంత్ర్య సమర యోధుల త్యాగాలను స్మ రించుకుంటూ దేశాభివృద్ధి కి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, 2047 నాటికి వికసిత్ భారత్ లక్ష్య సాధ నలో యువత కీలక పాత్ర పోషించాలని కోరారు. ప్రిన్సిపాల్ ఆకుతోట శాం తారాంకర్ణ మాట్లాడుతూ మహనీయుల త్యాగాల స్ఫూర్తితో దేశ సేవకు ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకు న్నాయి. కార్య క్రమంలో వైస్ ప్రిన్సిపాల్ గూడూరు లక్ష్మీనారాయ ణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ప్రజావాణి సొసైటీ కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా అధ్యక్షులుగా గాడిపెల్లి వెంకటేశ్వర్లు నియామకం..

**కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఆగస్టు 15 (ప్రజా వీక్షణం న్యూస్)**

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో ప్రజావాణి జనచైతన్య డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా సంస్థాగత బలోపేతంలో భాగంగా జిల్లా స్థాయి బాధ్యతలను అప్పగిస్తున్నట్లు సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు మహేష్ వర్మ తెలిపారు. ఈ క్రమంలో కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా అధ్యక్షులుగా గాడిపెల్లి వెంకటేశ్వర్లును నియమిస్తూ నియామక పత్రాన్ని ప్రజావాణి సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు మహేష్ వర్మ అందజేశారు. ఈ సందర్భంగా మహేష్ వర్మ మాట్లాడుతూ.. ప్రజా వాణి సొసైటీ లక్ష్యాలు, ఆశయాలకు అనుగుణంగా జిల్లా అధ్యక్షులు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, ప్రజా సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. ప్రజల్లో చైతన్యం కల్పించడం, ప్రజలకు అందుబాటులో ఉండే సేవా కార్యక్రమాలను విస్తృతం చేయడం, అర్హులైన వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించడం వంటి కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని తెలిపారు. గాడిపెల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో బాధ్యతలను అప్పగించి, ప్రజావాణి సొసైటీ సేవా కార్యక్రమాల్లో భాగస్వామిని చేసినందుకు సంతోషం వ్యక్తం చేశారు. తనకు అప్పగించిన బాధ్యతలను నిబద్ధతతో నిర్వహిస్తూ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తానని తెలిపారు.



ప్రజలకు అండగా నిలిచి, సొసైటీ సేవా కార్యక్రమాలను కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లాలో విస్తృతంగా ముందుకు తీసుకెళ్తానని అన్నారు. ప్రజా సమస్యలపై ప్రశ్నించే గొంతుకగా, ప్రజల హక్కులు మరియు సంక్షేమం కోసం పనిచేస్తూ “ప్రజల కోసం.. ప్రజలతో కలిసి.. ప్రజావాణి” అనే స్ఫూర్తితో ముందుకు సాగుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజావాణి సొసైటీ రాష్ట్ర నాయకులు పడాల శివతేజ, నాయకులు దాసరి శ్రీనివాస్, నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

# హైవే అధికారుల నిర్లక్ష్యానికి నిండు ప్రాణం బలి!

## గోతిలో మోటార్ సైకిల్ పడి పోలవరం వాసి మృతి

## హడావుడిగా వచ్చి గొయ్యిని పూడ్చిన హైవే సిబ్బంది

**ఏలూరు జిల్లా ఆగస్టు 15(ప్రజా వీక్షణం)**

ఏలూరు జిల్లా పరిధిలో జాతీయ రహదారి అధికారుల నిర్లక్ష్యానికి ఓ నిండు ప్రాణం గాలిలో కలిసిపోయింది. జాతీయ రహదారి మెయింటెనెన్స్ కొనసాగించడానికి టోల్ గేట్ల ద్వారా కోట్లాది రూపాయలు దండుకుంటున్న కాంట్రాక్టర్లు మరామ్మతులు సరిగా చేయకపోవడంతో ఎన్నో ప్రమాదాలు జరుగుతున్నాయి. పోలవరం పంచాయతీ పరిధిలోని ఎడ్లగూడెం గ్రామానికి చెందిన వారా నాని (38) తన బైక్‌పై రెండు రోజుల క్రితం గురువారం ఉదయం విజయవాడ వెళ్లి వస్తుండగా దెందులూరు నర్సీసు రోడ్డు బ్రిడ్జిపై ఉన్న గోతిలో స్కూటర్ పడి అదుపుతప్పి పడిపోవడంతో తీవ్రగాయాలపాలయ్యారు. అతడిని ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రికి, అనంతరం ఒక ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. అక్కడి నుండి మళ్లీ తిరిగి ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రికి గురువారం సాయంత్రం తీసుకువచ్చారు. అక్కడ చికిత్స పొందుతూ ఆయన ప్రాణాలు కోల్పోయినట్లు వైద్యులు తెలిపారు. ?ఈ నేపథ్యంలో హడావుడిగా నేషనల్ హైవే అథారిటీ అధికారులు మేల్కొని తమ సిబ్బందితో వచ్చి దెందులూరు నర్సీసు రోడ్డు బ్రిడ్జిపై ఉన్న గొయ్యిని పూడ్చి తమ తప్పుమీ లేదన్నట్లు చేతులు దులుపుకుంటున్నారు. మృతుడి బంధువులు మాత్రం జాతీయ రహదారిపై ఉన్న గొయ్యి వల్లే నాని ప్రాణం కోల్పోయాడని పోలీసులకు ఫిర్యాదు చేశారు. నానికి భార్య, ఒక కుమారుడు, కుమార్తె ఉన్నారు. పోలవరం పంచాయతీలో స్వీపర్‌గా ఉద్యోగం చేస్తున్న నాని మృతితో కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది. సోదరుడు వారా



సురేష్ ఫిర్యాదు మేరకు దెందులూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. రెండు వారాల క్రితమే నాని కుమార్తె ఊసేల వేడుక ఘనంగా నిర్వహించగా, ఆ టీవీ గుర్తులు చెరగకమునుపే నాని మృతి చెందడంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. గతంలోనూ ఏలూరు నమ్మవంలోని ఆశ్రమం అనుపత్రి సమీపంలోని జాతీయ రహదారిపై గోయ్యి వల్ల ఒక వ్యక్తి మరణించగా హైవే ఇంజనీర్లపై ఏలూరు రూరల్ పోలీసులు కేసు నమోదు చేసిన ఘటనలు ఉన్నాయి. ?ఈ ఘటనపై పోలవరం నియోజకవర్గ కాంగ్రెస్ కోఆర్డినేటర్ బండి విజయ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ, అధికారుల నిర్లక్ష్యంపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. అధికారుల అసమర్థత వల్లే ఈ ప్రాణనష్టం జరిగిందని, టోల్ గేట్ల వద్ద భారీగా డబ్బులు వసూలు చేస్తున్నా రోడ్లపై గుంతలను కూడా పూడ్చలేని స్థితి ఎందుకు వచ్చిందని ప్రశ్నించారు. ఈ ప్రాణనష్టానికి దెందులూరు ఎమ్మెల్యే బాధ్యత వహిస్తారా లేక రోడ్డు నిర్వహణ అధికారులు సమాధానం చెబుతారా అని నిలదీస్తూ, అసలు బాధ్యులు ఎవరో త్వరగా తేల్చి చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.

ప్రజావీక్షణం
దినపత్రిక

# అంబేద్కర్ నగర్ కాలనీలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు..

దేవరకద్ర ఆగస్టు 15 ప్రజా విక్షణం

80 స్వాతంత్ర దినోత్సవ వేడుకలు సందర్భంగా శనివారం దేవరకద్ర మున్సిపాలిటీ పరిధిలోని అంబేద్కర్ నగర్ కాలనీలో అంబేద్కర్ యువజన అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు వెంకట్ ,జెండా వేగరవేయడం జరిగింది మాజీ మార్కెట్ చైర్మన్ దొబ్బలి ఆంజనేయులు ,మాజీ ఎంపీటీసీ జగన్,ప్రధాన కార్యదర్శి గిద్దే రాములు, ఉపాధ్యక్షులు చంద్ర శేఖర్,అంబేద్కర్ యువజన సంఘం పెద్దలు యువకులు పాల్గొన్నారు.



# ఆలయంలో కొనసాగుతున్న అఖండ భజన..

దేవరకద్ర. ఆగస్టు 15 ప్రజా విక్షణం

దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలో ఉన్న శ్రీ ఈశ్వర వీరప్పయ్య స్వామి ఆలయంలో శ్రావణమాసం ప్రారంభం సందర్భంగా అఖండ దీపారాధన, మరియు భజన కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రావణమాసంలో ప్రతి సంవత్సరం స్వామివారి ఆలయంలో 41 రోజులపాటు అఖండ దీపారాధన పెట్టడం అనావాతిగా వస్తున్నది అని అర్చకులు తెలిపారు. దీపారాధన భజన కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహిస్తారు. దీనిలో భాగంగానే శ్రావణమాసం మూడవ రోజు శనివారం ఆలయంలో శ్రీ ఈశ్వర వీరప్పయ్య స్వామికి ప్రత్యేక పూజలు అభిషేకాలు అలంకరణ వంటి పూజా కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించి . ఆలయంలో అఖండ దీపారాధన వెలిగించరు.భజన కార్యక్రమాన్ని నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ దేవస్థానం ఈవో శివానంద చారి, అర్చకులు నాగరాజు, నాగభూషణ్ , భజన బృందం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# జి.వి.ఎస్.ఆర్ కాలనీలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఆగస్టు 15 (ప్రజా వీక్షణం న్యూస్)

రెండో డివిజన్ పరిధిలోని గుండ్లసింగారం జి.వి.ఎస్. ఆర్ కాలనీలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడు కలను కాలనీ సభ్యులు, ప్రజాప్రతినిధులు ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా కాలనీ అధ్యక్షుడు కుక్కల రాజు మాట్లాడు తూ ఎందరో స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు, వీరోచిత పోరాటాల ఫలి తంగానే దేశానికి స్వాతం త్ర్యం లభించిందన్నారు. విభిన్న మతాలు, సంస్కృ తులకు భారతదేశం వేదిక గా నిలిచి ప్రపంచ దేశాల్లో ప్రత్యేక గుర్తింపు పొందింద ని పేర్కొన్నారు. కార్యక్రమం లో మాజీ, తాజా కార్పొరేట ర్ రవి నాయక్, కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షుడు పుట్ట తిరుపతి, మాజీ హనుమ కొండ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మాదాసి అజయ్, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు రాజయ్య, సీసీ రోడ్డు కాంట్రాక్టర్ నాగేశ్వర రావుతో పాటు కాలనీ మహిళలు పాల్గొన్నారు.



# కొయ్యలగూడెంలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు!

కొయ్యలగూడెం, ఆగస్టు 15:(ప్రజా వీక్షణం)



కొయ్యలగూడెం పట్టణంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అత్యంత ఘనంగా మరియు వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకల సందర్భంగా పట్టణంలోని బాయ్స్ హైస్కూల్, గర్ల్స్ హైస్కూల్, ఎమ్మార్వో కార్యాలయం అలాగే స్వర్ణ గ్రామ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమాలలో ఏలూరు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షురాలు ఆకుల అరుణ కుమారి ముఖ్య అతిథిగా పాల్గొని, టీడీపీ నాయకులు మరియు కార్యకర్తలతో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ వేడుకల్లో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొని జాతీయ స్ఫూర్తిని చాటారు.

# ప్రజాసేవకు గుర్తింపు.. జిల్లా ఉత్తమ పంచాయతీ కార్యదర్శిగా తల్లాప్రగడ రవిచంద్ర

తాడేపల్లిగూడెం ప్రతినిది ఆగస్టు 15 (ప్రజా వీక్షణం)

తాడేపల్లిగూడెం మండలంలోని అరుగోలను పంచాయతీ అభివృద్ధి అధికారిగా సేవలందిస్తున్న తల్లాప్రగడ రవిచంద్ర జిల్లా ఉత్తమ పంచాయతీ కార్యదర్శిగా శనివారం అవార్డును అందుకున్నారు. భీమవరంలో నిర్వహించిన 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో జిల్లా ఉత్తమ పంచాయతీ కార్యదర్శిగా తల్లాప్రగడ రవిచంద్ర రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు చేతుల మీదుగా ఈ పురస్కారాన్ని స్వీకరించారు. విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేస్తూ, ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండటం, వారి సమస్యల పరిష్కారానికి చొరవ చూపడం, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువ చేయడంతో పాటు గ్రామాభివృద్ధికి విశేష కృషి చేసినందుకు తల్లాప్రగడ రవిచంద్ర సేవలను గుర్తించి ఈ పురస్కారాన్ని అందజేశారు. ప్రజల అవసరాలను గుర్తించి పంచాయతీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న రవిచంద్రకు జిల్లా స్థాయిలో లభించిన ఈ గుర్తింపు పట్ల పలువురు అధికారులు, కార్యదర్శులు ప్రత్యేకఅభినందనలు తెలియజేశారు. ప్రజాసేవలో మరింత ఉత్సాహంతో ముందుకు సాగుతూ భవిష్యత్తులో మరిన్ని పురస్కారాలు అందుకోవాలని వారు ఆకాంక్షించారు.



# రేషన్ స్మార్ట్ కార్డుల పంపిణీ..

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఆగస్టు 15 (ప్రజా వీక్షణం న్యూస్)

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో రేషన్ స్మార్ట్ కార్డుల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ శాసన మండలి వైస్ చైర్మన్ బండ ప్రకాష్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్ పాల్గొని లబ్ధిదారులకు రేషన్ స్మార్ట్ కార్డులను అందజేశారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు మరింత సులభంగా, పారదర్శకంగా అందించడంలో స్మార్ట్ రేషన్ కార్డులు కీలకంగా నిలుస్తాయని ఈ సందర్భంగా నాయకులు పేర్కొన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హరిత , జాయింట్ కలెక్టర్ డేవిడ్ , జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



# హసన్‌పర్తి పోలీస్ స్టేషన్ లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఆగస్టు 15 (ప్రజా వీక్షణం న్యూస్)

హసన్‌పర్తి పోలీస్ స్టేషన్ ఆవరణలో 80వ స్వాతం త్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ఎ. మహేందర్ జాతీయ పతా కాన్ని ఆవిష్కరించి పోలీస్ సిబ్బంది, ప్రజలకు స్వాతం త్ర్య దినోత్సవ శుభాకాంక్ష లు తెలిపారు. దేశ రక్షణ, శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులు అందిస్తున్న సేవలను గుర్తు చేశారు. అనంతరం ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన హసన్ పర్తి పోలీస్ స్టేషన్ కానిస్టేబుల్ ధనుంజయ్‌కు సిబ్బంది ఘన నివాళులు అర్పించారు. ఆయన మృతి పోలీస్ శాఖకు తీర ని లోటని ఇన్‌స్పెక్టర్ మహేందర్ పేర్కొన్నారు. ధనుంజయ్ కుటుంబానికి పోలీస్ శాఖ అండగా ఉంటుందని భరోసా ఇచ్చా రు. సిబ్బంది రెండు నిమి షాలు మౌనం పాటించి సంతాపం తెలిపారు.కార్యక్రమంలో ఎస్ఐ లు దేవేందర్, రవి, సుజిత్ తో పాటు ఏఎస్ఐ లు, కానిస్టే బుళ్లు, హోంగార్డులు, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# ఐడీఓసీలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

## జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ చాహాత్ బాజ్ పాయి

ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఆగస్టు 15 (ప్రజా వీక్షణం న్యూస్)



భారత 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరిం చుకుని హన్మకొండ జిల్లా కలెక్టరేట్‌లోని ఐడీఓసీ కార్యాలయంలో స్వాతం త్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ చాహాత్ బాజ్ పాయి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, పోలీస్ గౌర వ వందనం స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల ను స్మరించుకుంటూ, వారి ఆశయాలకు అనుగుణం గా ప్రజాసేవకు అంకితభా వంతో పనిచేయాలని అధి కారులకు, సిబ్బందికి సూచించారు. జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసు కెళ్లేందుకు సమష్టి కృషి చేయాలని పిలుపు నిచ్చారు. అనంతరం స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఎన్. రవి, జిల్లా రెవెన్యూ అధికారి శ్రీని వాస్, వివిధ శాఖల జిల్లా అధికారులు, అధికారులు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# హన్మకొండలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఆగస్టు 15 (ప్రజా వీక్షణం న్యూస్)

హన్మకొండ జిల్లా కేంద్రంలో ని పోలీస్ పరేడ్ గ్రౌండ్స్‌లో భారత 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనం గా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధా ల శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనం స్వీకరించా రు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల ను స్మరించుకుంటూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యత నిస్తూ పనిచేస్తోందన్నా రు. హన్మకొండ జిల్లాలో చేపట్టి న వివిధ అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలను వివరించా రు. దేశ సమగ్ర అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. అనంత రం స్వాతంత్ర్య సమరయో ధులు, వారి కుటుంబ సభ్యులను ఘనంగా సన్మానించారు. వివిధ ప్రభుత్వ శాఖలు ఏర్పాటు చేసిన శకటాలు, అభివృద్ధి కార్యక్రమాల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల దేశ భక్తి, సాంస్కృతిక కార్యక్ర మాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. విధి నిర్వహణ లో ఉత్తమ ప్రతిభ కనబరి చిన అధికారులు, ఉద్యోగు లకు ప్రశంసా పత్రాలు అందజేశారు.కార్యక్రమంలో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కేఆర్ నాగ రాజు, పోలీస్ కమిషనర్ శ్వేత, కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి, జీడబ్ల్యూఎం సీ కమిషనర్ టి.వెంకన్న, డీసీపీ ధార కవిత, అదన పు కలెక్టర్ రవి, జిల్లా అధికారులు, ప్రజాప్రతిని ధులు, విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.






# ఏపుగుంటలో అంబరాన్ని అంటిన సంబురాలు:

## ఘనంగా టీడీపీ నాయకులు కాళ్నిడీ రాంబాబు జన్మదిన వేడుకలు



టీ. నర్సాపురం, ఆగస్టు 15: (ప్రజా వీక్షణం)

ఏలూరు జిల్లా, టీ.నర్సాపురం మండలం, ఏపుగుంట పంచాయతీలో శనివారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు కాళ్నిడీ రాంబాబు జన్మదిన వేడుకలు ఎంతో ఆనందకర వాతావరణంలో జరిగాయి. జాతి కోసం ప్రాణాలర్పించిన స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకు నే పవిత్ర దినం కావడంతో, అదే రోజు పుట్టినరోజు జరుపుకుంటున్న రాంబా బు వేడుకలు గ్రామస్థులకు మరింత ఉత్సాహాన్నిచ్చాయి. ఈ కార్యక్రమానికి మండల సబ్-ఇన్‌స్పెక్టర్ జయబాబు మరియు టీడీపీ సీనియర్ నాయకులు శీలం వెంకటేశ్వ రరావు ముఖ్య అతిథులుగా విచ్చేసి వేడుకలను మరింత శోభాయమానం చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక సభలో టీ. నర్సాపురం మండల సబ్ ఇన్స్పెక్టర్ జయ బాబు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య ప్రాముఖ్యతను వివరించారు .ఎంతో మంది మహానుభావుల త్యాగాలు, పోరాటాల ఫలితమే నేడు మనం అనుభవిస్తున్న స్వాతంత్ర్యమని, ఆ త్యాగాలను నేటి యువత ఎప్పటికీ మరచిపోకూడదని తెలిపారు. దేశభక్తిని పెంపొందించు కుంటూ, సమాజంలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ పోలీసులతో కలిసి పనిచేయాలని కోరారు. అలాగే, దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన ఈ పవిత్ర దినాన పుట్టినరోజు జరుపుకుంటున్న కాళ్నిడీ రాంబాబు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని మనసారా ఆకాంక్షించా రు.అలాగే, టీడీపీ సీనియర్ నాయకులు శీలం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, జాతి కోసం ప్రాణాలర్పించిన మహావీరుల త్యాగాలను స్మరించుకునే ఈ శుభదినం మనందరికీ ఎంతో గర్వకారణమని, సరిగ్గా ఇదే రోజున జన్మదినం జరుపుకోవడం రాంబాబు చేసుకున్న అదృష్టమని అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాల కు అనుగుణంగా ప్రతి ఒక్కరూ దేశాభివృద్ధికి, సమాజ సంక్షేమానికి పాటుపడాలని పిలుపునిచ్చారు. ప్రజా సమస్యలపై ఎప్పుడూ స్పందిస్తూ నిస్వార్థంగా సేవలందిస్తున్న రాంబాబు భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని, ఆయనకు భగవంతుని ఆశీస్సులు ఎప్పుడూ ఉండాలని దీవించారు.అనంతరం ముఖ్య అతిథులు ఎస్ఐ జయబాబు మరియు శీలం వెంకటేశ్వరరావు సమక్షంలో 2కాళ్నిడీ రాంబాబు కేక్ కట్ చేసి, అక్కడున్న అభిమానులకు, గ్రామస్తులకు తినిపించి సంతోషాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, మిత్రులు రాంబాబుకు పూలమాలలు వేసి, శాలువాలతో ఘనంగా సత్కరించి తమ అభినందనలు తెలిపారు. ఏపుగుంట పంచాయతీ పరిధిలోని పలువురు ప్రముఖులు, పార్టీ శ్రేణులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ వేడుకలను దిగ్విజయవంతం చేశారు. ఇందులో పోలవరం నియోజకవర్గం ప్రజల అభిమానులు నాయకులు కార్యకర్తలు ఘనంగా పాల్గొన్నారు.

# బారెగూడలో ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు....

## అభివృద్ధి పథంలో గ్రామాన్ని ముందుకు తీసుకెళ్తాం: సర్పంచ్ వేణుగోపాల్...

సిర్పూర్ కాగజ్ నగర్ ప్రతినిధి: ఆగస్టు 15( ప్రజావీ క్షణం న్యూస్)



కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ మండలం బారెగూడ గ్రామ పంచాయతీ కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కోట వేణుగోపాల్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, జాతీయ గీతం అనంతరం గౌరవ వందనం చేశారు. సర్పంచ్ వేణుగోపాల్ మాట్లాడుతూ.. ఎందరో స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు, పోరాటాల ఫలితంగానే నేడు మనం స్వేచ్ఛా వాయువులు పీలుస్తున్నామని అన్నారు. వారి త్యాగాలను స్ఫూర్తిగా తీసుకుని దేశ ప్రగతిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.బారెగూడ గ్రామ అభివృద్ధే తన ప్రధాన ధ్యేయమని సర్పంచ్ స్పష్టం చేశారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ గ్రామంలో మౌలిక వసతుల అభివృద్ధి, ప్రజా సంక్షేమ కార్యక్రమాలకు ప్రాధాన్యతనిస్తూ ముందుకు సాగుతామని తెలిపారు. గ్రామ ప్రజల సహకారం, సూచనలతో బారెగూడను మరింత అభివృద్ధి చెందిన గ్రామంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, పంచాయతీ సిబ్బంది, మహిళలు, యువత, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# అవినీతి ఆస్కారం లేకుండా పారదర్శకంగా రేషన్ పంపిణీ..





## స్మార్ట్ కార్డులతో లబ్ధిదారులకు తప్పనున్న ఇబ్బందులు..

## మార్పులు చేర్పులు మరింత సులభం..

## ఆర్థిక ఇబ్బందులు ఉన్నా సంక్షేమం ఆపలేదు..

## స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీని లాంఛనంగా ప్రారంభించిన పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు..

దేవరకద్ర ఆగస్టు 15 ప్రజా విక్షణం

ఇకపై రేషన్ పంపిణీ వ్యవస్థ మరింత సులభతరం కానున్నదని, అత్యంత పారదర్శకంగా ఎలాంటి అవినీతికి తావు లేకుండా రేషన్ పంపిణీ వ్యవస్థకు శ్రీకారం చుట్టినట్లు పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, తెలిపారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టరేట్‌లో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి, మహబూబ్ నగర్ కలెక్టర్ కుష్బూ గుప్తా తో కలిసి మంత్రి జూపల్లి కృష్ణారావు స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీని లాంఛనంగా ప్రారంభించారు. లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను ఆయన అందజేశారు.

ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు, మాట్లాడుతూ, ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రేషన్ కార్డుల జారీకి ప్రత్యేక చర్యలు తీసుకుంటుందన్నారు. గత పదేళ్లలో కొత్త రేషన్ కార్డులు జారీ కాలేదని, ప్రస్తుత ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర వ్యాప్తంగా కోటీ ఐదు లక్షల స్మార్ట్ కొత్త రేషన్ కార్డులను జారీ చేసినట్లు తెలిపారు. కొత్తగా కుటుంబ సభ్యుల పేర్లను చేర్చడం ద్వారా అదనంగా సన్నబియ్యం అందించే చర్యలు చేపట్టినట్లు చెప్పారు.జిల్లాలో కొత్తగా మంజూరు చేసిన కార్డులతో కలిపి మొత్తం రేషన్ కార్డుల సంఖ్య 2,79,523 కు చేరిందన్నారు. వీటితో 9,61,377 మంది లబ్ధిదారులు ఉన్నారన్నారు.డిజిటల్ రేషన్ కార్డులతో పారదర్శకత సాంకేతికతను వినియోగించుకుని రేషన్ కార్డులను స్మార్ట్ కార్డులుగా మార్చినట్లు మంత్రి తెలిపారు. కుటుంబ సభ్యుల వివరాల్లో మార్పులు, కొత్త సభ్యుల చేరిక, వివాహం అనంతరం పేర్ల మార్పు వంటి ప్రక్రియలను మరింత సులభతరం చేయడమే స్మార్ట్ రేషన్ కార్డుల ప్రధాన ఉద్దేశమన్నారు.

రేషన్ దుకాణాలకు ప్రభుత్వం నుంచి వచ్చిన సరుకులు, వాటి నిల్వలు, లబ్ధిదారులకు పంపిణీ చేసిన సరుకుల వివరాలను సైతం పారదర్శకంగా తెలుసుకునే అవకాశం ఉంటుందని చెప్పారు. స్మార్ట్ రేషన్ కార్డులోని వివరాలను లబ్ధిదారులు ఆన్‌లైన్‌లో పరిశీలించుకోవచ్చన్నారు. ప్రభుత్వ నిధులు దుర్వినియోగం కాకుండా చూడటం, ప్రజలకు పారదర్శకంగా సేవలు అందించడం, అవినీతికి అవకాశం లేకుండా చేయడమే ఈ విధానం లక్ష్యమని తెలిపారు.

గత రెండున్నరేళ్లలో ప్రజా ప్రభుత్వం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందని మంత్రి పేర్కొన్నారు. గత ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను కొనసాగించడంతో పాటు రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఇళ్లు, సన్నబియ్యానికి బోనస్, రూ.500కే గ్యాస్ సిలిండర్, ఉచిత విద్యుత్ వంటి కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. అర్హులైన వారికి కొత్తగా పెన్షన్లు అందించేందుకు కూడా ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు. ఆర్థికంగా ఎన్నో ఇబ్బందులు ఉన్నా సంక్షేమ కార్యక్రమాలను మాత్రం ఆపడం లేదని ఈ సందర్భంగా మంత్రి స్పష్టం చేశారు.

ప్రజలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవడంతో పాటు తమ పిల్లల విద్యపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని మంత్రి సూచించారు. సాంకేతికతను సద్వినియోగం చేసుకుని పిల్లలు జ్ఞానాన్ని పెంపొందించుకునేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని కోరారు. గ్రామాల అభివృద్ధి, స్వయం సమృద్ధి కోసం మహిళా సంఘాలు, రైతు సంఘాలు సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి. హరిప్రియ, అసిస్టెంట్ కలెక్టర్ అండర్ ట్రైనీ సాయి శివాని, జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ మల్లు నరసింహారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కరి అనిత, మేయర్ జి. మమత, భూత్పూర్ మున్సిపల్ చైర్మన్ మూడావత్ బాలకోటి, డి. ఎస్.సి.ఓ గంప శ్రీనివాస్, జిల్లా అధికారులు, స్మార్ట్ రేషన్ కార్డు లబ్ధిదారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ జిల్లా ఉత్తమ సేవా మెరిట్ అవార్డు విజేతగా అరుణ

## మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా పురస్కార ప్రదానం

నందిగామ, ఆగస్టు 15 (ప్రజా వీక్షణం):

ఎన్టీఆర్ జిల్లా ఘనంగా నిర్వహించిన 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా నందిగామ ఏరియా ఆసుపత్రికి ప్రత్యేక గుర్తింపు లభించింది. తన విధి నిర్వహణలో చూపిన చిత్తశుద్ధి, నిబద్ధత మరియు విశేష సేవలకు గుర్తింపుగా నందిగామ ఏరియా ఆసుపత్రి ఉద్యోగి శ్రీమతి అరుణ 'ఉత్తమ సేవా మెరిట్ అవార్డు'ను సొంతం చేసుకున్నారు. రాష్ట్ర ఐటీ, విద్యా శాఖల మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా శ్రీమతి అరుణ ఈ ప్రతిష్ఠాత్మక అవార్డును అందుకున్నారు.ఆసుపత్రి సేవలను మరింత మెరుగుపరచడంలో అరుణ చేసిన కృషి గణనీయమని ఈ సందర్భంగా అధికారులు కొనియాడారు. ఈ అవార్డు నందిగామ ఏరియా ఆసుపత్రికి గర్వకారణమని ఆసుపత్రి సిబ్బంది, స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ వేపూరి నాగేశ్వరరావు శ్రీమతి అరుణను అభినందిస్తూ, ఆమె సేవలు ఇలాగే కొనసాగి మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.




# విద్యార్థులపై ఒత్తిడి పెరుగుతోంది.. వ్యవస్థ మారాలి

## - వైఫల్యాన్ని భరించే ధైర్యం.. విద్యలోనూ నేర్పాలి
## - మార్కుల కోసం కాదు.. జీవితాన్ని గెలవడానికి చదువు

హెచ్. ప్రతాప్

భారత విద్యా వ్యవస్థను కుదిపేస్తున్న అత్యంత ఆందోళనకర అంశాల్లో విద్యార్థుల ఆత్మహత్యలు ఒకటి. జాతీయ నేర గణాంకాల సంస్థ గణాంకాల ప్రకారం, 2014లో 8,068గా ఉన్న విద్యార్థుల ఆత్మహత్యలు 2024 నాటికి 14,488కు చేరాయి. అంటే పదేళ్లలో దాదాపు 80 శాతం పెరుగుదల. 2014--2024 మధ్యకాలంలో దేశవ్యాప్తంగా 1.23 లక్షలకు పైగా విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడ్డారు. 2024లోనే పరీక్షల్లో విఫలమయ్యామనే కారణంతో 2,032 మంది ప్రాణాలు కోల్పోయారు.

ఈ గణాంకాలు పరీక్షా వ్యవస్థను మాత్రమే కాదు, విద్యార్థులపై పెరుగుతున్న మానసిక, కుటుంబ, సామాజిక ఒత్తిళ్లను కూడా తీవ్రంగా పరిశీలించాల్సిన అవసరాన్ని సూచిస్తున్నాయి. పరీక్షలో తక్కువ మార్కులు రావడం ఒక విద్యా ఫలితం మాత్రమే; అది వ్యక్తి ప్రతిభకు, భవిష్యత్తుకు తుది తీర్పు కాదు. ఒక పరీక్షలో విఫలమైనా మరో అవకాశం, మరో మార్గం, మరో రంగంలో విజయం సాధించే అవకాశాలు ఉంటాయి.పాఠశాలలు, కళాశాలల్లో కౌన్సెలింగ్ వ్యవస్థను బలోపేతం చేయడం అత్యవసరం. పరీక్షల ముందు మాత్రమే కాకుండా ఏడాది పొడవునా విద్యార్థుల మానసిక స్థితిని గమనించే శిక్షణ పొందిన కౌన్సెలర్లు అందుబాటులో ఉండాలి. తల్లిదండ్రులు మార్కులపై ప్రశ్నించడం తో పాటు పిల్లల భావాలను వినే అలవాటు పెంచుకోవాలి. ఉపాధ్యాయ ులు కూడా విద్యార్థుల ప్రవర్తనలో కనిపించే అకస్మాత్తు మార్పులను గుర్తించి సమయానికి సహాయం అందించాలి.అదే సమయంలో పరీక్షా విధానాల్లో నిరంతర మూల్యాంకనం, పునఃపరీక్ష అవకాశాలు, పారదర్శకత, సాంకేతిక భద్రత, నైపుణ్య ఆధారిత మూల్యాంకనానికి ప్రాధాన్యం పెరగాలి. 2022లోనే పరీక్షల్లో వైఫల్యాన్ని కారణంగా పేర్కొన్న 2,248 విద్యార్థి ఆత్మహత్యలు నమోదయ్యాయి. విద్యార్థిని మార్కుల సంఖ్యగా కాకుండా ఒక సంపూర్ణ వ్యక్తిగా చూడాల్సిన సమయం ఇది. పరీక్షలో విజయం ముఖ్యం; కానీ జీవితంపై నమ్మకం మరింత ముఖ్యం. ప్రతి విద్యాసంస్థలో 'విఫలమైతే ఏమి చేయాలి?' అనే ప్రశ్నకు సమాధానంతో పాటు 'సంక్షోభంలో ఉన్న విద్యార్థిని ఎలా ఆదుకోవాలి?' అనే వ్యవస్థ కూడా ఉండాలి.

# కట్టలు తెంచుకున్న రోమాన్స్.. హుషారు పిట్టలు !



యువతరమే లక్ష్యంగా తీర్చిదిద్దిన తాజా చిత్రం 'హుషారు పిట్టలు'. ఏషియన్ సురేశ్ ఫిల్మ్స్ లాంటి పెద్ద సంస్థ దీన్ని స్వయంగా విడుదల చేస్తుండటం.. ప్రేక్షకుల దృష్టి ఈ సినిమాపై పడింది. రవి (అన్ష్) టాపర్. టెన్త్‌లో స్కూల్ ఫస్ట్. చదువు తప్ప మరో ధ్యాస లేని ఆ కుర్రాడిని.. ఊళ్లోని బాలు గ్యాంగ్ అశ్లీల వీడియోలు చూపించి చెడగొడుతుంది. దీంతో పుస్తకాల్ని పక్కకు పెట్టేసి అమ్మాయిల్ని పడేసే పనిలో పడతాడు. ఈ క్రమంలోనే అదే ఊరిలో ఉండే చిట్టి (వాసవి గణెళిశన్)ని ఇష్టపడతాడు. అప్పటికే అతనిపై ఆకర్షణతో ఉన్న ఆమె కూడా అతడికి దగ్గరవుతుంది. పరిపక్వత లేని ఆ వయసులో వాళ్లిద్దరూ హద్దులు దాటేస్తారు. ఓరోజు అలా కలిసి ఉండగా తల్లిదండ్రులకు దొరికిపోతారు. మరి ఆ తర్వాత ఏమైంది? తమ పిల్లల్ని అలా చూడకూడని స్థితిలో చూసిన ఆ తల్లిదండ్రులు ఏమైపోయారు? ఆ బాధని గుండెల్లో దాచుకుని ఎలాంటి కఠిన నిర్ణయాలు తీసుకున్నారు? ఓవైపు అమ్మానాన్నల వ్యతిరేకతను.. సమాజం నుంచి ఎదురయ్యే ఛీత్కారాలను ఎదుర్కొంటూ ఆ జంట తమ ప్రేమ కోసం ఏం చేశారు? దాని వల్ల వాళ్ల జీవితాల్లో చోటు చేసుకున్న పరిణామాలేంటి? ఆఖరికి వాళ్లు ఒక్కటయ్యారా.. లేదా? చిన్న వయసులో తెలిసీ తెలియక చేసిన తప్పు వల్ల ఆఖరికి వాళ్ల జీవితాలు ఎలా మారాయి? అన్నది మిగిలిన కథ. ఇది యువతరం లక్ష్యంగా రూపొందిన సినిమా. టీజర్.. ట్రైలర్‌లతోనే ఈ చిత్ర కంటెంట్ ఏంటి? ఎంత బోల్డ్‌గా ఉంటుందనే దానిపై స్పష్టత ఇచ్చేశారు. 'బస్ స్టాప్', 'ఈరోజుల్లో..' లాంటి చిత్రాల ఛాయల్లోనే సాగుతుంది. సినిమాలో సింహభాగం అడల్ట్ కంటెంట్‌తో నవ్వులు పంచి.. ఆఖరిలో ఎమోషనల్ టచ్‌తో చిన్న సందేశం ఇచ్చి ప్రేక్షకుల్ని థియేటర్ నుంచి బయటికి పంపుతుంది. ఇది పిల్లలతో పాటు తల్లిదండ్రులు చూడాల్సిన చిత్రమే అయినప్పటికీ.. ఆ అడల్ట్ కంటెంట్‌ని స్వీకరించే సాహసం చేస్తారా అన్నది సందేహమే. నాయకా నాయికల పాత్రల పరిచయం.. ఒకరిపై ఒకరికి ఆకర్షణ.. ఫోన్ ముచ్చట్లు.. హద్దులు దాటి దగ్గరయ్యేందుకు చేసే ప్రయత్నాలు.. కథలో సంఘర్షణని రగిలించేలా ఉంటాయి. అంత వరకు చాటుమాటుగా సాగిన రవి – చిట్టీల వ్యవహారం ఇంటిదాకా చేరడంతో ద్వితీయార్థం ఆసక్తికరంగా మొదలవుతుంది. కాకపోతే ఆయా సన్నివేశాలన్నీ ఊహలకు అందేలా ఉంటాయి. ఇక ఎప్పుడైతే వీళ్లు రెడ్ హ్యాండెడ్‌గా ఇంట్లో వాళ్లకి దొరికిపోతారో అక్కడి నుంచి కథ సీరియస్ టోన్‌లోకి టర్న్ తీసుకుంటుంది. రవి – చిట్టి తప్పటడుగులు వేయడం వెనకున్న కారణాల్ని బలంగా చెప్పే ప్రయత్నం చేశారు. పిల్లలు ఎదురుగా తల్లిదండ్రులు చేసే పనులు వాళ్ల వ్యక్తిత్వాలపై ఎలాంటి ప్రభావం చూపిస్తాయి.. అతి గారాబం.. తప్పుడు స్నేహాలు, సెల్ ఫోన్ వాడకం వాళ్లని ఎలా తప్పుడు దారుల్లో నడిచేలా పురిగొల్పుతాయన్నది కళ్లకు కట్టినట్లు చూపించారు. పరిణతి లేని ప్రేమికుల్లా ఆ రెండు పాత్రల్లో అన్ష్, వాసవి సహజమైన నటనతో ఆద్యంతం అలరించారు. రొమాంటిక్ సీన్స్ తో పాటు భావోద్వేగ భరిత సన్నివేశాల్లోనూ మెప్పించారు. ముఖ్యంగా చిట్టి పాత్రలో వాసవి చెప్పే డైలాగ్స్.. శైలు పాత్రని ఇబ్బంది పెడుతూ తను చేసే హంగామా యువతకి బాగా వినోదాన్ని పంచిస్తుంది. కథానాయిక తండ్రి పాత్రలో గోవర్ధన్, హీరో తల్లిదండ్రులుగా సునీత, రమేష్ ఆకట్టుకుంటారు. ఇది తెలిసిన కథే అయినా.. యువతరాన్ని ఆకట్టుకునేలా మలచడంలో దర్శకుడు విజయం సాధించాడు.

# డిసి సక్సెస్‌తో మైత్రీమూవీ మేకర్స్ విజయోత్సవ వేడుక



టాలెంటెడ్ డైరెక్టర్ లోకేష్ కనగరాజ్ ప్రధాన పాత్రలో నటించిన 'డిసి' చిత్రం బాక్సాఫీస్ వద్ద అద్భుతమైన విజయాన్ని సొంతం చేసుకుని దూసుకుపోతోంది. ఈ సినిమా సాధించిన సంచలన విజయంతో చిత్ర పరిశ్రమలో ప్రశంసల జల్లు కురుస్తోంది. అయితే ఈ సినిమా సాధించిన సక్సెస్ నేపథ్యంలో ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ మోస్ట్ అవేటెడ్ పాన్-ఇండియా ప్రాజెక్ట్ 'ఎఎ23' టీమ్ మరియు ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్ అధినేతలు డైరెక్టర్ లోకేష్ కనగరాజ్‌ను ప్రత్యేకంగా అభినందించారు. 'డిసి' మూవీ బ్లాక్‌బస్టర్ సక్సెస్‌ను పురస్కరించుకుని చిత్ర యూనిట్ ఘనంగా వేడుకలు నిర్వహించింది. ఈ సెలబ్రేషన్స్‌కు సంబంధించిన ప్రత్యేక ఫొటోలను మైత్రి మూవీ మేకర్స్ సోషల్ మీడియా వేదికగా అభిమానులతో పంచుకున్నారు. 'డిసి చిత్రానికి అఖండ విజయం అందించినందుకు అభినందనలు లోకేష్ కనగరాజ్. ఇప్పుడు ఎఎ23 వంతు! అంటూ మైత్రీ రాసుకొచ్చింది. ప్రస్తుతం డీసీ సక్సెస్ మూడ్‌లో ఉన్న లోకీ త్వరలోనే 'ఎఎ23' ప్రాజెక్ట్‌ను పట్టాలెక్కించబోతున్నాడు.

# సైరాబాను ఫస్ట్ లుక్ విడుదల

హీరో ఆది సాయికుమార్ కథానాయకుడిగా నటిస్తున్న సరికొత్త తెలుగు చిత్రం 'సైరాబాను' ఫస్ట్ లుక్ పోస్టర్‌ను నేడు, స్వాతంత్య్ర దినోత్సవ సందర్భంగా ఆఫీషియల్ గా రిలీజ్ చేశారు. ఈ సినిమాలో ఆది సాయికుమార్ సరసన 'మసూద' చిత్రంతో మంచి గుర్తింపు తెచ్చుకున్న బాంధవి శ్రీధర్ హీరోయిన్‌గా నటిస్తోంది. హాస్య మూవీస్ పతాకంపై ప్రముఖ నిర్మాత రాజేష్ దండా ఈ క్రేజీ ప్రాజెక్ట్‌ను ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తుండగా, ఈ చిత్రం ద్వారా ఫణి కృష్ణ సిరికి దర్శకుడిగా తెలుగు చిత్రసీమకు పరిచయం అవుతున్నారు. ఈ సినిమా విభిన్న సంస్కృతుల నేపథ్యంలో సాగే ఒక పవర్‌ఫుల్ అండ్ వైబ్రెంట్ లవ్ స్టోరీగా తెరకెక్కుతోంది. ఔట్ అండ్ ఔట్ కామెడీ, ఎమోషనల్ ఫ్యామిలీ డ్రామా ఎలిమెంట్స్‌తో రూపొందుతున్న ఈ చిత్రానికి ప్రముఖ మ్యూజిక్ డైరెక్టర్ శేఖర్ చంద్ర స్వరాలను అందిస్తున్నారు. శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ మూవీకి సంబంధించిన మరిన్ని వివరాలను త్వరలోనే చిత్ర యూనిట్ ప్రకటించనుంది. అయితే పోస్టర్‌లోని నేపథ్యం కథను మరింత ఆసక్తికరంగా మారుస్తోంది. ఒకవైపు హిందూ దేవాలయం, మరోవైపు ఇస్లామిక్ శైలిలో నిర్మించిన కట్టడం రెండు విభిన్న ప్రపంచాలను ఒకే ఫ్రేమ్‌లో నిలబెట్టినట్లుగా అనిపిస్తోంది. మధ్యలో ఎగురుతున్న తెల్ల పావురాలు శాంతి, ప్రేమకు ప్రతీకగా నిలుస్తూ పోస్టర్ లుక్ మాత్రం ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది. ఈ సినిమాలో హీరో ఆది సాయికుమార్ పక్కా తెలుగు సాంప్రదాయాలు, పద్ధతులు ఉన్న కుటుంబానికి చెందిన యువకుడిగా నటిస్తున్నారు. అలాగే, హీరోయిన్ బాంధవి శ్రీధర్ ఆధునిక ఆలోచనలు ఉన్న ముస్లిం యువతి (సైరాబాను) పాత్రలో కనిపిస్తున్నారు. వేర్వేరు నేపథ్యాలు, ఆచారాలు ఉన్న ఈ ఇద్దరి మధ్య ప్రేమ ఎలా చిగురించింది, వారి ప్రేమను గెలిపించుకోవడానికి ఎలాంటి ఇబ్బందులు పడ్డారు అనేదే ఈ సినిమా కథాంశంగా తెరకెక్కుతున్నట్లు తెలుస్తోంది. దర్శకుడు ఫణి కృష్ణ సిరికి ఈ ప్రేమకథను ఎమోషనల్‌గానే కాకుండా, రెండు కుటుంబాల మధ్య జరిగే ఔట్ అండ్ ఔట్ ఫ్యామిలీ కామెడీ ఎంటర్‌టైనర్‌గా కూడా తెరకెక్కిస్తున్నారు.



# విజయ్ రణబాలి నుంచి పోస్టర్ విడుదల

స్వాతంత్య్ర దినోత్సవ కానుకగా రౌడీ స్టార్ విజయ్ దేవరకొండ నటిస్తున్న భారీ పీరియాడిక్ యాక్షన్ డ్రామా 'రణబాలి' సినిమా నుంచి మేకర్స్ ఒక పవర్‌ఫుల్ పోస్టర్‌ను విడుదల చేశారు. దర్శకుడు రాహుల్ సంకృత్యాన్ తెరకెక్కిస్తున్న ఈ చిత్రం 1854-1878 కాలంలో రాయలసీమ నేపథ్యంలో బ్రిటిష్ వలస పాలనకు వ్యతిరేకంగా సాగే చారిత్రక పోరాటం ఆధారంగా రూపుదిద్దుకుంటోంది. 'మరపురాని చరిత్రలోని అత్యంత సాహసోపేతమైన అధ్యాయం అనే ట్యాగ్‌లైన్‌తో ఈ పోస్టర్ హైలైట్ అవుతోంది. ఈ పోస్టర్‌లో విజయ్ దేవరకొండ రక్తం, మట్టితో కూడిన యుద్ధ వీరుడి రూపంలో కనిపిస్తున్నారు. ఆయన పొడవుగా ఉన్న జుట్టు, మీసం, ఒంటిపై గాయాలు ఈ పాత్ర తీవ్రతను తెలియజేస్తున్నాయి. జాతీయ జెండా ఆయన భుజంపై ఒక యోధుడి కవచంలా కప్పబడి ఉంది. దీనికి ఉన్న రక్తపు మరకలు స్వాతంత్య్ర పోరాటంలోని త్యాగాన్ని ప్రతిబింబిస్తున్నాయి. ఇక ప్రస్తుతం ఇందుకు సంబంధించిన లుక్ వైరల్‌గా మారింది. ఈ చిత్రంలో విజయ్ సరసన రష్మిక మందన్న నటిస్తుండగా, హాలీవుడ్ నటుడు ఆర్నాల్డ్ వోస్లూ (ది మమ్మీ ఫేమ్) కీలక పాత్రలో కనిపించనున్నారు. ఈ చిత్రం త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానుంది.




# ఓటిటి బాటపట్టిన చెన్నై లవ్ స్టోరీ

కిరణ్ అబ్బవరం, శ్రీ గౌరీ ప్రియ ప్రధానపాత్రల్లో తెరకెక్కిన చిత్రం 'చెన్నై లవ్‌స్టోరీ' ఓటిటి బాట పట్టింది. రవి నంబూరి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా ఇటీవల ప్రేక్షకుల ముందుకు వచ్చి యూత్‌కు కనెక్ట్ అయింది. ఇప్పుడీ ప్రేమకథ ఓటీటీలోకి వచ్చేందుకు సిద్ధమైంది. సోనీలివ్ వేదికగా ఆగస్టు 21 నుంచి స్ట్రీమింగ్ కానుంది. తెలుగుతోపాటు హిందీ, తమిళం, కన్నడ, మలయాళం భాషల్లో అందుబాటులోకి రానున్నట్లు సంస్థ అధికారికంగా తెలిపింది. కథేంటంటే..: నివి (శ్రీ గౌరీ ప్రియ) తను ప్రేమించిన అబ్బాయి అజయ్ (త్రిగుణ్)తో కలిసి పెళ్లికి సిద్ధమవుతుంది. కానీ, తీరా ముహూర్త సమయానికి పెళ్లి పీటలెక్కాల్సిన ఆ కుర్రాడు తాను మరో అమ్మాయిని ప్రేమించానని చెప్పి.. బ్రేకప్ చెప్పి వెళ్లిపోతాడు. ఆమెని ఆ బాధ నుంచి బయట పడేసేందుకు మిత్రులు చెన్నైకి తీసుకెళ్లినా ఏ మార్పూ రాదు. పైగా ప్రేమ విఫలమైన బాధలో దేవదాసులా మందుకు బానిసవుతుంది. అలాంటి సమయంలో ఆమె ఉంటున్న ఇంట్లోకి స్టీవెన్ శంకర్ (కిరణ్ అబ్బవరం) అడుగు పెడతాడు. అతనొక అనాథ. దర్శకుడవ్వాలన్న ఆశతో చెన్నైలోకి అడుగు పెట్టిన అతనికి.. నివి ఫ్రెండ్స్ గ్యాంగే ఆశ్రయమిస్తారు. మొదట్లో స్టీవెన్ చేసే పనులు నివికి చిరాకు తెప్పించినా.. క్రమంగా అతని మాటలు, చేతలు తనలో మార్పు తెస్తాయి. ఈ క్రమంలోనే బ్రేకప్ బాధ నుంచి బయటపడి.. స్టీవెన్‌కి దగ్గరవుతుంది. మళ్లీ ఆమెలో ప్రేమ చిగురిస్తుంది. మరి ఆ తర్వాత వాళ్లిద్దరి ప్రయాణం ఎలా సాగిందనేది కథ.

Printed & published owned by K.SRAVAN KUMAR. Printed Published RK PRINTING PRESS at 6-1-948 Boyawada Street Nalgonda.Pin : 508001. Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. RNI.NO.APTEL/2009/29433.(CELL ) 9866330400 prajaveekshanam@gmail.com